# దేవాదాయ భూములను కాపాడండి...

**- తెలంగాణ దేవాదాయ అడిషనల్ కమిషన్‌కు ఫిర్యాదు**

**కొందుర్గు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయానికి గల భూములలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని విచ్చలవిడిగా యంత్రాలు యాజమానులు మట్టి తవ్వకాలను చేస్తూ మట్టిని అమ్ముకుంటున్నారని, చెట్లను నరుకుతున్నారని స్థానిక ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు శుక్రవారం నాడు రాష్ట్ర దేవాదాయ ఆడిషనల్ కమీషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా దేవాలయం భూములలో అక్రమంగా భవనాలు నిర్మిస్తున్నారని, అందులో గల చెట్లను నరుకుతున్నారని, సమాధులను కట్టుచుతున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తవ్వి అమ్ముకుంటున్నారని స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ నిర్మాణం చేసిన కట్టడాల దేవాలయ భూమిలో ఉన్నాయని, 3 నెలల్లో స్వాధీనం చేసుకోవాలని కోర్టు తీర్పు ఇచ్చిన అమలు కాలేదని వారు వివరించారు. వెంటనే స్పందించి దేవాలయం భూములను కాపాడాలని వారు కోరారు.




# ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు

**-పరిశీలించిన మేడ్చల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్, సిపి**
**-కీసరలోని హోలీ మేరి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల కౌంటింగ్**



మేడ్చల్ జిల్లాలోని కీసరలోని హోలీమేరి కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్, సిపి, అదనపు కలెక్టర్, ఆర్ఓలు అధికారులు, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 1, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి కీసర మండలం బోగారంలోని హోలీమేరి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్, జిల్లా ఎన్నికల పరిశీలకులు ఎస్‌కె జైన్, పూర్వాగార్గ్, అమన్‌మిట్టల్‌లు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని బోగారంలోని హోలీమేరి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను వారు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఈ కళాశాలలో ఐదు సెంటర్లలో జరుగుతున్నందున ప్రశాంత వాతావరణంలో జరగటానికి అధికార యంత్రాంగం సిద్ధం చేస్తుంది. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి మేడ్చల్ జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగ పరిశీలించి అధికారులకు, సూచనలు, సలహాలు చేయటం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండ అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఎజెంట్ల రాకపోకల కోసం వేరువేరు మార్గాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్స్‌ను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండ సాఫీగ జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనిలో వారితో పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిసిపి జానకి, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ కోసం ఏర్పాట్లు సిద్ధం చేసిన దృశ్యం

# క్షణక్షణం.. భయంభయం

**- గెలుపోటముల అంచనాల్లో అభ్యర్థులు**



**తాండూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** సెంబ్లీ ఎన్నికలు జరిగి 24 గంటలు గడిచిపోయాయి. ఫలితాల వెల్లడికి ఇంకా ఒక్క రోజు గడువు ఉండటంతో అభ్యర్థుల్లో గుబులు మొదలైంది. విజయం ఎవరిని వరిస్తుందోనన్న భయం వెంటాడుతుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపోటములపై ఆరా తీస్తున్నారు. సానుకూల ఓటుబ్యాంకు, ప్రతికూల ఓటు బ్యాంకు ఎక్కడెక్కడ ఉన్నాయో అంచనా వేస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్‌తో పాటు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మద్య గట్టీ పోటి నెలకొంది. నియోజకవర్గంలోని తాండూరు, బషీరాబాద్, పెద్దెముల్, యాలాల మండలాలకు సంబందించి నాయకులు ఓటు బ్యాంకుపై ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా మైనార్టీల ఓట్లు ఎవరికి అనుకూలంగా వేశారని ఆరా తీస్తున్నారు. ముస్లీం మైనార్టీ ఓటర్లపై కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. రెండు పార్టీల అభ్యర్థులూ ఆయా ఓటు బ్యాంకు తమకే అనుకూలంగా ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ లోలోపల మాత్రం ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. ఓటింగ్ ముగిసిన ప్పటి నుంచి ఇరు పార్టీల అభ్యర్థులకు సంబందించి ఆయా పార్టీల నేతలు పోలింగ్‌పై కూడికలు, తీసివేతలు వేసుకున్నారు. తమ మండలంలో ఉన్న ఓట్ల సంఖ్య, నమోదైన ఓట్ల సంఖ్య గణిస్తున్నారు. అందులో తమకు అనుకూల ఓట్ల పైనా అంచనా వేసుకుంటున్నారు. ఫలానా గ్రామంలో తమకు వ్యతిరేక ఓట్లు పడే అవకాశాలు ఉంటా యని లెక్కలు కడుతున్నారు. దాదాపు రెండు పార్టీలు ముస్లీం, బిసి ఓటు బ్యాంకుతో పాటు స్థానికేతర ఓటర్లు తమ వైపే మొగ్గు చూపి ఉంటారని అనుకుంటున్నారు. అదేవిదంగా బిసిల ఓటు బ్యాంకు కూడా భారీగానే ఉంది. గిరిజన, ఎస్సీ ఓటర్లతో పాటు ముదిరాజ్ ఓటర్లు అధికంగా ఉన్నారు. ముదిరాజ్ ఓటర్లపై కూడ అభ్యర్థులు దృష్టి పెట్టారు. అయితే, ఆయా పార్టీల నాయకులు మాత్రం ఎవరికి వారు తమ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారని లెక్క లు తీస్తున్నారు.

ఏది ఏమైనా అభ్యర్థుల భవితవ్యం బయట పడాలంటే మరోక్క రోజు ఆగాల్సిందే.

# కమ్ముకున్న పొగమంచు



నాగర్‌గూడలో కమ్ముకున్న పొగమంచు



కంది-షాద్‌నగర్ జాతీయ రహదారిపై లైట్లు వేసుకుని వస్తున్న వాహనదారులు

**షాబాద్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

గత రెండు రోజుల నుండి ఉదయం పొగమంచు కమ్ముకుంటుంది. దీంతో శుక్రవారం ఉదయం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8గంటల వరకు పొగమంచు ఉండడంతో వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లారు.

# మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పోలింగ్ ఆలస్యంతో పెరిగిన పోల్ ఓటింగ్ శాతం

**-జిల్లా వ్యాప్తంగా 56.17శాతంకు పెరిగిన పోలింగ్ నమోదు**
**-3న కీసరలోని హోలీమేరి కళాశాలలోనే 5 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 1, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొన్ని చోట్ల ఆలస్యంగ కొనసాగటంతో పోల్ ఓటింగ్ పోలింగ్ శాతం రాత్రి వరకు 56.17శాతం నమోదు జరిగింది. గురువారం సాయంత్రం 5గంటల వరకు 49.25శాతం పోలింగ్ నమోదు కాగ జిల్లా వ్యాప్తంగ పోలింగ్ పూర్తి వరకు 56.17శాతం నమోదు అయింది. అయితే గురువారం సాయంత్రం 5గంటల వరకు మాత్రం పోలింగ్ 49.25శాతంగ నమోదు కావటం జరిగిన సంగతి తెలిసిందే. అయితే సాయంత్రం 5గంటల తరువాత కూడ పలు పోలింగ్ కేంద్రాల్లో గేట్‌లోపల ఓటర్లు క్యూలో నిలబడి ఉండటంతో పోలింగ్ పూర్తి వరకు మరింత పోలింగ్ జరిగి జిల్లా వ్యాప్తంగ పోలింగ్ 56.17శాతం పెరిగినట్లు ఆలస్యంగ అధికారికంగ వెల్లడించారు. మేడ్చల్ నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 6,37,839మంది ఓటర్లు ఉండగ వీరిలో 3,96,790మంది ఓటర్లు ఓటు హక్కును (62.24శాతం) వినియోగించుకున్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో మొత్తం 4,89,043మంది ఓటర్లు ఉండగ వీరిలో 2,64,189మంది తమ ఓటు హక్కును (54.02శాతం) వినియోగించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 6,99,130మంది ఉండగ వీరిలో 3,99,752మంది ఓటు హక్కును (57.18శాతం) మంది వినియోగించుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మొత్తం 4,63,864మంది ఓటర్లు ఉండగ వీరిలో 2,49,894మంది ఓటర్లు తమ ఓటు హక్కును (53.87శాతం) వినియోగించుకున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 5,29,416మంది ఉండగ వీరిలో 2,72,870మంది ఓటు హక్కును (51.54శాతం) వినియోగించుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 56.17శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు ఆలస్యంగ వెల్లడించటం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవిఎంలు మొరాయించటంతోనూ ప్రత్యామ్నాయంగ తీసుకవచ్చె వరకు పోలింగ్ ఓ గంట పాటు నిలిచిపోవటంతో, మరి కొన్ని చోట్ల అరగంట పాటు, 15నిమిషాల పాటు మొరాయించటంతో కొన్ని కేంద్రాల్లో సాయంత్రం 5గంటల తరువాత కూడ ఆలస్యంగ పోలింగ్ జరగటం, క్యూలైన్లలో బారులు తీరా నిలబడి ఉండటంతో ఓటింగ్ పోలింగ్ ఆలస్యంగ కొనసాగింది. మరి కొన్ని చోట్ల పోలింగ్ సాంకేతిక సమస్యలతో నెమ్మదిగా కొనసాగటంతోనూ సాయంత్రం తరువాత కూడ గేట్ లోపల ఉన్న వారికి ఓటు హక్కును వినియోగించుకోవటానికి అవకాశం కల్పించారు. పోలింగ్ పూర్తి జరిగిన తరువాతనే ఆలస్యంగ పోలింగ్ శాతంను వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగ ఓటర్లు 28,19,292మంది ఓటర్లు ఉండగ వీరిలో 15,83,675మంది ఓటు హక్కును (56.17శాతం) మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తరువాత అదే నవంబరు 30వ తేదీన రాత్రి ఈవిఎంలను ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు తరలించి అక్కడి నుంచి అన్ని నియోజకవర్గాల నుంచి కీసరలోని హోలీమేరి కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలకు కాన్వాయ్ వాహనాలతో పోలీసు బందోబస్తు మధ్య ఈవిఎం యంత్రాలను తరలించటం జరిగింది. ఇక ఈ నెల 3వ తేదీన ఆదివారం కీసరలోని హోలీ మేరి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు జరుగనుంది.

# స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంల తరలింపు

**-జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి**



ఈవీఎం లను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచి సీల్ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి, ఎన్నికల అధికారులు

**పరిగి డిసెంబర్ 1, ప్రభాతవార్త:**

శాసనసభ ఎన్నికల సందర్భంగా గురువారం నిర్వహించిన పోలింగ్ అనంతరం కౌంటింగ్ సెంటర్ కు తరలించిన ఈవీఎంలను కౌంటింగ్ సెంటర్ లోని స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ లో జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్క్రూటిని నిర్వహించి స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి సీల్ చేయడం జరిగింది. ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ లతో పాటు నాలుగు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, విజయకుమారి, శ్రీనివాసరావు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## నేడు జిల్లా త్వైకాండో టోర్నమెంట్..ఎంపికలు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** డిసెంబర్ 2వ తేదీన మేడ్చల్ జిల్లా త్వైకాండో టోర్నమెంట్-ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వినోద్‌కుమార్ తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా త్వైకాండో టోర్నమెంట్ ఎంపికలు 2023-24కు అండర్-14, అండర్-17 బాలురు, బాలికలుకు ఎంపికలు శనివారం నిర్వహిస్తామని తెలిపారు. కాప్రా చర్లపల్లిలోని ఆక్స్‌ఫోర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణలో డిసెంబర్ 2న పోటీలు జరుగుతాయని క్రీడాకారులు శుక్రవారం ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేసిన వారికి అర్హత ఉందని తెలిపారు. క్రీడాకారులు ఎలిజబిలిటీ ఫారమ్, ఒరిజినల్ బోనాఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్, గత సంవత్సరం ప్రోగ్రెస్ కార్డు వెంట తీసుకువచ్చిన వారు ఆడుతున్నారని తెలిపారు. ఇతర వివరాలకు కన్వీనర్ రాజు 9948484384, స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ 9492888929 నంబర్లకు సంప్రదించాలని వినోద్‌కుమార్ తెలిపారు.

# నువ్వా..నేనా..?

**-ఈవీఎంలో అభ్యర్థుల భవితవ్యం -అసెంబ్లీ కా..ఇంటి కా..అభ్యర్థుల్లో నెలకొన్న సందిగ్దత**
**-గెలుపు ధీమాలో..తగ్గేది లేదంటున్న అభ్యర్థులు**



వికారాబాద్ నియోజకవర్గ ముఖ చిత్రం

**వికారాబాద్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఆదివారం ఉండటంతో బరిలో ఉన్న అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఓటరు మహాశయులు ఎవరిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపుతారో..ఎవరినీ ఇంటి కి పంపుతారో తేలే రోజు దగ్గరపడింది. దీంతో అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం యంత్రాల్లో దాగి ఉంది. వారి భవితవ్యం బయటపడేందుకు కేవలం ఒక్క రోజు మాత్రమే ఉండటంతో అభ్యర్థుల్లో గెలుపు..ఓటమి లపై ఆందోళన మొదలైంది. ఎవరైనా వారిని కదిలిస్తే మాత్రం..గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలిచేది తామే నని, ప్రభుత్వం సైతం తమదేనంటూ.. తగ్గేది లేదన్నట్లు అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ధీమా విషయంలో మేక పోతు గాంభీర్యం ప్రదర్శించినప్పటికీ.. లోలోపల మాత్రం ఆందోళన చెందుతున్నారు అభ్యర్థులు. వికారాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మద్యనే పోటీ నెలకొంది. పలు సర్వే సంస్థలు సైతం వీరిద్దరి ఓటమి, గెలుపు పైనా సర్వేలను బయటపెట్టింది. వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ ల మద్యనే ద్వి ముఖ పోటీ ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**-మెజార్టీ తమదే నంటున్న ఇరు పార్టీల నాయకులు...**

బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్‌లు అసెంబ్లీ ఎన్నికల బరిలో నువ్వా..నేనా..అన్న విధంగా పోటీలో నిలిచారు. ఎన్నికల పోలింగ్ నవంబర్ 30న పూర్తి అయినప్పటి నుంచి ద్వితీయ శ్రేణి నాయకులు గెలుపు తమదేనని, భారీ మెజార్టీ వస్తుందంటూ ఇరుపార్టీల నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థుల వద్దకు వెళ్ళి తాము భారీ మెజార్టీతో గెలుపొందుతామంటూ కబుర్లు చెప్పి అభ్యర్థుల మెప్పు పొందే ప్రయత్నం చేస్తున్నారు. అభ్యర్థులు మాత్రం ఎవరి మాట నమ్మాలో..ఎవరి మాట నమ్మరాదో తెలియక కౌంటింగ్ రోజు కోసం ఎదురు చూస్తున్నారు. రాత్రుళ్ళు నిద్ర కూడా పోకుండా సర్వే సంస్థల వారికి ఫోన్లు చేసి తమ పరిస్థితి ఎలా ఉంది అంటూ ఆరా తీస్తున్నారు. తామె గెలుస్తామని క్రింది స్థాయి నాయకులు చెప్పినప్పుడు కాస్తా సంతోషం అనిపించినా..లోలోపల మాత్రం తెలియని ఆందోళన అభ్యర్థుల్లో నెలకొంది. ఎవరు ఎంత ఉబ్బితబ్బిబ్బు చేసినా..కౌటింగ్ రోజు కోసం క్యాలండర్ వైపు చూస్తున్నారు. కౌంటింగ్ కు కేవలం ఒక రోజు ఉండటంతో 24 గంటలు ఎలా గడుస్తాయని గడియారం వైపు పదే పదే ఆశగా ఎదరు చూస్తున్నారు ఇరు పార్టీల అభ్యర్థులు.

**-అసెంబ్లీ కా..ఇంటి కా...**

బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ పై గెలుపొందారు. ప్రస్తుతం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందితే అసెంబ్లీకి పోయి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతారని, లేని పక్షంలో అతను నమ్ముకున్న వైద్య వృత్తి కే పరిమితమవుతారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ 2008 ఉప ఎన్నికల్లో ప్రత్యర్థిపై దాదాపు 30 వేల మెజార్టీ ఓట్లతో గెలుపొందగా, 2009 సార్వత్రిక ఎన్నికల్లో సైత గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రి పదవి సైతం చేపట్టారు. తదనంతరం 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందితే గతంలో కంటే ఎక్కువగా వికారాబాద్ నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తారని, ఆయనకున్న రాజకీయ పలుకుబడితో అత్యున్నత పదవులు సైతం అధిరోహించే అవకాశాలు సైతం ప్రసాద్‌కుమార్‌కు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అదృష్టం తిరగబడితే మాత్రం ఇంటి బాట పట్టక తప్పదని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా.. ఇరువురి అభ్యర్థుల చూపు అసెంబ్లీ వైపు ఉండటంతో..ఓటరు మహాశయులు ఎవరినీ ఇంటికి పంపుతారో..ఎవరినీ అసెంబ్లీకి పంపుతారో మరో 24 గంటల పాటు వేచి చూడాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు.

# అందరి చూపు కొడంగల్ పైనే !!

**-కొడంగల్‌లో అభ్యర్థుల గెలుపుపై బెట్టింగ్‌ల జోరు**




**కొడంగల్, డిసెంబర్ 1ప్రభాతవార్త :**

కొడంగల్ అంటే ఒకప్పుడు విసిరేసిన విస్తార్లా వెనుకబడిన నియోజకవర్గం. కొడంగల్ అంటే వరంగలా.. అంటూ అందరూ అవహేళనగా మాట్లాడేవారు. అయితే అదే కొడంగల్ నియోజకవర్గం ప్రస్తుతం అందరి దృష్టి కొడంగల్ పైనే అన్నట్లుగా మారుమ్రోగుతుంది. తెలంగాణా రాష్ట్రంతో పాటు ఇటు ఆంద్రా, అటూ సరిహద్దు కర్నాటక రాష్ట్రాల్లోను కొడంగల్‌లో అభ్యర్దుల గెలుపు ఓటములపై చర్చల జోరందదుకున్నాయి. కొడంగల్‌లో అభ్యర్దుల గెలుపుపై భారీగా బెట్టింగులు కొనసాగుతున్నాయి. తెలంగాణాతో పాటు ఆంద్రా, కర్నాటక రాష్ట్రాల్లోను బెట్టింగుల జోరు కొనసాగుతుండడంతో రూ.కోట్లు దాటి ఉండవచ్చని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఏ గ్రామంలో నల్గురు కూడినా ఇక్కడ అభ్యర్దుల గెలుపుపైనే ప్రధాన చర్చ అన్న చందంగా మారింది. కొడంగల్‌లో ఫలానా అభ్యర్ది గెలుస్తాడని బెట్టింగుకు ముందుకు వస్తే కాదు మా పార్టీ అభ్యర్ది గెలుస్తాడంటూ పందెనికి రెడీ అవుతున్నారు. ప్రధానంగా కాంగ్రేస్ పీసీసీ అద్యక్షులు ఫైర్‌బ్రాండ్ రేవంత్‌రెడ్డి గెలుపుపై రూ.100కు రూ.1000 అనే తీరులో బెట్టింగుల జోరు ఉపందుకుంది. మరోపక్క అభ్యర్ది మోజార్టీపై కూడ బెట్టింగుల జోరు కొనసాగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ నియోజకవర్గం రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటు ప్రధాన ఎన్నికల సంఘం దృష్టిని ఆకర్శించడంతో పాటు రాష్ట్ర, దేశ స్దాయిలో జాతీయ నాయకులను సైతం కదిలించిన నియోజకవర్గంగా కొడంగల్ నియోజకవర్గం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఒక దశలో తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి రాకున్నా ఫర్వాలేదు కానీ కొడంగల్‌లో పీసీసీ అద్యక్షులు, ఫైర్‌బ్రాండ్‌ను ఓడించాలనే పట్టుదలతో అధికార పక్షం పావులు కదిపింది. ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది పోటీలో ఉన్న అభ్యర్దులు కోట్లల్లో ఖర్చు చేసేందుకు వెనుకాడలేదు. ఎన్నికలకు రెండు రోజుల ముందు భారీగా డబ్బుల పంపిణీ జరిగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు కౌంట్‌డౌన్ ప్రారంభం సమయం దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. గెలుపు ఓటములపై ఎవరి అంచనాలు వారు లెక్కలేసుకుంటున్నారు. రాష్ట్రంలోనే అందరి దృష్టిని ఆకర్శించిన కొడంగల్ నియోజకవర్గంలో గెలుపుపై ఎవరి ధీమా వారిదే అనే తీరులో ఆసక్తిని రేకెత్తిసుంది. రాష్ట్రంలోనే తీవ్ర ఉత్కంఠను రేకిత్తిస్తున్న కొడంగల్ పోరులో ఇరుపార్టీల్లోను గుబులు రేపుతున్నా పైపైకి మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తుండడం విశేషం. ఏదిఏమైనా రసవత్తరంగా సాగిన ఎన్నికల్లో కొడంగల్ బాదుషా ఎవరన్నది తేలాలంటే మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే.

# జనవరి 13,14 తేదీల్లో 'బంజారా కాంక్లేవ్'

## మాజీ ఎంపి రవీంద్ర నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాయక్, రవినాయక్

హైదరాబాద్, డిసెంబర్ 1,ప్రభాతవార్త: బంజారా యువతను అన్నిరంగాల్లో చైతన్యపరిచేందుకు జనవరి 13,14తేదీల్లో రెండు రోజులుపాటు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో 'బంజారా కాంక్లేవ్ "పేరిట భారీ సదస్సును నిర్వహించనున్నట్లు దక్షిణ భారత్,మహారాష్ట్ర ,మధ్యభారత్ బంజారా సేవాలలాల్ సమితి( డిబియంబిఎస్ఎస్) ఫౌండర్ మాజీ ఎంపి రవీంద్రనాయక్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ డిబిఎంబిఎస్ జాతీయ కన్వీనర్ జి.రవినాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో కార్యక్రమ కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా రవీంద్రనాయక్ మాట్లాడుతూ ఈకాంక్లేవ్‌లో దేశంలోని అన్నిరాష్ట్రాల నుంచి బంజారా నేతలు పాల్గొంటారని తెలిపారు. ముఖ్యంగా సేవాలాల్ మహారాజ్ పర్యటించిన, పడావ్ చేసిన ప్రాంతాలు, 11రాష్ట్రాల్లో బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలపై రెండురోజులపాటు చర్చ జరుగుతుందన్నారు. అలాగే బంజారా గోర్బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చి బంజారా గోర్బొలి భాషాభివృద్ధికి పాటుపడటంతోపాటు, బంజారా నిరుద్యోగ యువతకు ఉద్యోగం, ఉపాధి, నిరుద్యోగ బృతి తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు.

# అరికెపూడి గాంధీకి అభినందనలు తెలిపిన రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం సభ్యులు




కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 1, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన అరికెపూడి గాంధీని శుక్రవారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అరికెపూడి గాంధీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురంధరెడ్డి, కమిటీ సభ్యులు కార్తిక్‌రావు, తాండవ కృష్ణ, జి.ప్రసాద్, శ్రీధర్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో స్థానిక సంక్షేమ సంఘం వారు అందరూ కష్టపడి పనిచేశారని కృతజ్ఞతలు తెలిపారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శిగా ప్రభురాజ్

హైదరాబాద్,డిసెంబర్ 1,ప్రభాతవార్త: సౌత్‌సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి ప్రభురాజ్ నియమితులయ్యారు. శుక్రవారం సికింద్రాబాద్ కేంద్ర కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమూవేశంలో జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య ప్రభురాజ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రభురాజ్ మాట్లాడుతూ ప్రతికార్యాలయానికి వెళ్లి కార్మికుల సమస్యలపై చర్చించి నిరంతరం అధికారులు దృష్టికితీసుకెళ్ళి పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానన్నారు. కార్మికులకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుని సంఘాన్ని మరింత పటిష్ట పరుస్తానన్నారు. ఈకార్యక్రమంలో జోనల్ మీడియా కోఆర్డినేటర్ రవిశంకర్ ముక్తేవి, సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్ నాగెండ్ల వెంకట నర్సయ్య, డిప్యూటీ డిజిటల్ సెక్రటరీ కొత్త మురళీకృష్ణ, కేంద్ర కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, వేగి మురళికృష్ణ, పివివిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన బిఆర్ఎస్‌కు ఉసురు తగులుతుంది



పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ మహాసభ నేతలు

సైఫాబాద్, డిసెంబర్ 1 ప్రభాతవార్త : రాష్ట్రంలో 52 లక్షల మంది ఉన్న ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిన బిఆర్ఎస్ పార్టీకి తమ ఉసురు తగులుతుందని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్‌ముదిరాజ్ అన్నారు. శుక్రవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 14వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చొప్పరి శంకర్‌ముదిరాజ్ మాట్లాడుతూ, పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకు దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదని, తొలి అమరుడుగా ఆయన పేరు ప్రకటించలేదని, కిష్టయ్య పేరుపై జిల్లా, కళాశాల ఏర్పాటు చేయక పోవడం శోచనీయమన్నారు. ముదిరాజ్‌ల సంక్షేమాన్ని విస్మరించిన పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గుణపాఠంగా నిలుస్తాయన్నారు. రేపు ఏర్పాటు చేయబోయే ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# షాపుకు వెళ్లిన విద్యార్థి అదృశ్యం



నేరెడ్‌మెట్ డిసెంబర్ 1 ప్రభాతవార్త: ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన నేరెడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డిఫెన్స్ కాలనీలో తల్లిదండ్రులతో కలసి నివాసముండే నిశ్చల్ చేతన్ రాపిరెడ్డి (16) నిర్మల్‌నగర్‌లోని భారతీయ విద్యాభవన్ కళాశాలలో 11వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 30వ తేదీనా సాయంత్రం 6గంటలకు ఇంటి సమీపంలోని ఓ దుకాణానికి వెళ్ళి వస్తానని చేతన్ రెడ్డి తన అమ్మకు చెప్పి వెళ్ళి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లి నేరెడ్‌మెట్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ



సైట్ 2లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త : బోరబండ సైట్ 2లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో నాగేంద్ర శ్రీనువాస్ గురుస్వామి 18వ పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈపూజకు అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాధా కృష్ణ, సురేష్ గౌడ్, ఆలయ అధ్యక్షులు జి.లక్ష్మణ్‌గౌడ్, ఆలయ పూజారులు సురేష్, ప్రవీణ్, కమిటి సభ్యులు బాలకృష్ణ, విజయ్, సత్యనారయణ, తివారి, సోమేష్, గోవింద్, రాజగౌడ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ముందు అయ్యప్ప స్వాముల ధర్నా

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త : జూబ్లిహిల్స్ స్కూల్ ముందు అయ్యప్పస్వాములు ధర్నా నిర్వహించారు. అయ్యప్ప మాల వేసుకున్న మౌతిక అనే విద్యార్థినిని ఉపాధ్యాయులు స్కూల్‌లోకి అనుమతించలేదు. స్కూల్ యూనిఫాం ఉంటేనే పాఠశాలకు రావాలని ఆదేశించారు. దీంతో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున స్కూల్ ముందు చేరుకుని ధర్నా చేశారు. అయ్యప్ప మాల వేసుకుంటే స్కూల్‌కు ఎందుకు రానివ్వరని ఉపాధ్యాయులను నిలదీశారు. కర్రలతో గేటుపై దాడి చేశారు. మౌతికను అవమానపరిచినందుకు స్కూల్ యాజమాన్యం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అయ్యప్పలు, అయ్యప్ప భక్తులు హెచ్చరించారు. స్కూల్ ఆవరణలో అయ్యప్ప స్వాములు బయటాయించి, జై శ్రీరామ్.. అంటూ నినాదాలు చేశారు.

# రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్



కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 1, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ శుక్రవారం టిపిసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ రేవంత్‌రెడ్డికి పూలబొకె అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ప్రజలంతా తెలంగాణ వైపు చూస్తున్నారని ఈ ఎన్నికల్లో వారి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు.

# అత్యాచార నిందితుడిని అప్పజెప్పాలి

## పోలీసుస్టేషన్ ముందు బస్తీవాసుల ఆందోళన




బోరబండ పోలీస్‌స్టేషన్ వద్ద న్యాయం చేయాలంటూ ఆందోళన చేస్తున్న సాయిబాబా నగర్ బస్తీ వాసులు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త : రోజు రోజుకి ఈ సమాజం ఎటుపోతుందా అనిపిస్తుంది.. ఈసమాజంలో ఆడవాళ్ళకే కాదు ముక్కుపచ్చలారని చిన్నారులకు కూడా రక్షణ లేదు, ప్రభుత్వాలు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినా ఆడపిల్లలపైన జరుగుతున్న దారుణాలను అడ్డుకోలేక పోతుంది. ముళ్ళపొదల్లో ఇరుక్కున్న మేకపిల్లలా... ఇంట్లో, బయట ఎక్కడ చూసినా ఆడపిల్ల చుట్టూ శత్రువులే.. కన్నతండ్రి తన కూతురుపైనే అత్యాచారానికి పాల్ప డిన ఘటనలు, చిన్నారులపై ఆగాయిత్యానికి పాల్పడిన సంఘటనలు గతంలో ఎన్నో ఉన్నాయి. అలాంటి ఘటనే తాజాగా మరోసారి వెలుగు చూసింది. మానవ మృగం, చిన్నారిపైన అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈఘటన బోరబండలో చోటు చేసుకుంది. వివరాల లోకి వెలితే ఎనిమిదేళ్ళ బాలికపై బోరబండ చెందిన యువకుడు(22) గత మూడురోజుల క్రితం లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈవిషయాన్ని ఎవరికైన చెబితే బాలిక తల్లిదండ్రులను చంపుతానని బెదిరించాడు. ఈవిషయం తెలుసుకున్న చిన్నారి తల్లిదండ్రులు ఆగ్రహంతో రగిలిపోయారు. చిన్నారిపైన ఆకిరాతకుడు చేసిన ఆఘాయిత్యానికి ఆడపిల్ల తల్లిదండ్రులు కుమిలిపో యారు. చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆయువకుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేప ట్టారు. ఇదిలా ఉండగా శుక్రవారం బాలిక తల్లిదం డ్రులతో పాటు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పోలీసు స్టేషన్‌కు వెళ్ళి బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని తమకు అప్పచెప్పాలంటూ ఆందోళనకు దిగారు. పోలీస్ స్టేషన్‌లో సిఐ భూపాల్ గౌడ్ వాళ్ళకు నచ్చచెప్పి తగిన విధంగా న్యాయం జరిగేలా చూస్తామని నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు.

# ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవ సందర్బంగా వాల్ పోస్టర్ విడుదల




గోషామహల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ఎయిడ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాలు కృషి చేయాలని తెలంగాణ టిఎన్‌జిఓ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం హుస్సేనీ (ముజీబ్)అన్నారు. నాంపల్లిలోని టిఎన్‌జిఓ యూనియన్ హైదరాబాద్ కార్యాలయంలో నవ భారతి నిర్మాన్ ఫౌండేషన్ రూపొందించిన ఎయిడ్స్ హెచ్.ఐ.వి వాల్ పోస్టర్ ముజీబ్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ముజీబ్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ బాధితులపై వివక్ష చూపకుండా వారికి చేయూత అందించాలని,స్వచ్ఛంద సేవా సంస్థలు ఎయిడ్స్ వ్యాధి వల్ల కలిగే అనర్ధాలను,ప్రజలకు, వివరించి వారిని చైతన్యపర్చాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అన్ని చర్యలు తీసుకుని శిబిరాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్,నవభారతి నిర్మాణ్ ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల హేమంత్‌లు మాట్లాడుతూ కౌగిలింత,షేక్‌హ్యాండ్స్ ,తాకటం,ఇవ్వడం,వల్లన,హెచ్ఐవి, వ్యాపించదన్నారు.గాలి,నీరు.దోమ,కాటు వలన హెచ్.విఐ వచ్చే అవకాశంలేదన్నారు.ఈకార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి వైదిక్‌శాస్త్రి,వహిద్,కృష్ణ,నవీన్,మహమ్మద్ జీషాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరీబాయి సేవలు మరువలేనివి : మాజీ మంత్రి గీతా రెడ్డి



ఈశ్వరీబాయికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: బడుగు బలహీన,అణగారిన వర్గాల కోసం ఈశ్వరీబాయి చేసిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి తెలిపారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్తాపక అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరీబాయి 105వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లి సెంట్‌జాన్స్ చర్చి చౌరస్తాలోని ఈశ్వరీబాయి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ తల్లి ఈశ్వరీబాయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు, పోరాటాలను గుర్తించి ముఖ్య మంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి గూడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, సికింద్రాబాద్ చిలుకలగూడ డివిజన్ నుంచి రెండు పర్యాయాలు కార్పోరేటర్‌గా పనిచేసి ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. తమ అమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఎవరిపై ఆధారపడకుండా వారి కాళ్లపై వారు నిలబడేందుకు 1996లో ఈశ్వరీబాయి నర్సింగ్ కళాశాలను నెలకొల్పి వేలాది మందికి ఉపాధి కల్పిం చడం జరిగిందన్నారు. ఆ మహానుభావురాలు బిడ్డగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాంచంద్రారెడ్డి, గీతా నర్సింగ్ హోం అడ్మిన్ మేఘనారెడ్డి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి సి.హెచ్.బాలక్రిష్ణ,రాష్ట్ర అధ్యక్షులు మహేశ్ బాబు,రాష్ట్ర నాయకులు దయానంద్, దళిత సంఘాల నేతలు దేవదత్తు, ఉమేశ్ బాబు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే సీటు కోసం ఎవరికి వారే ధీమా

కంటోన్మెంట్, డిసెంబర్ 1 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో 47 శాతం పోలింగ్ అయ్యాయి. ఈ ఎన్నికల్లో 10 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలువగా ప్రధాన పార్టీలకు చెందిన లాస్య నందిత (బిఆర్ఎస్), ఎన్.శ్రీగణేష్ (బిజెపి), డాక్టర్. జి.వి.వెన్నెల గద్దర్ (కాంగ్రెస్), అభ్యర్థుల మధ్యన జరిగిన ఉత్కంఠ పోటీల్లో ఎవరికి వారే తామే విజయం సాధి స్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం లోని ఏఏ బస్తీలలో, ఏఏ పార్టీవైపు ప్రజలు ఓట్లు వేశారని, ఏ పార్టీకి ఓట్లు తక్కువ పడి ఉన్నాయని అంచనాలు వేసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యకు కంటో న్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, అనితా ప్రభాకర్, నళిని కిరణ్, శ్యామ్‌కుమార్, లోకనాథం, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్‌లతో పాటు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎన్నికల ఇన్‌ఛార్జిలు గజ్జెల నాగేశ్, ఎం.ఎన్.శ్రీనివాస్, కట్టెల శ్రీనివాస్ యాదవ్, మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ,మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, బిఆర్ఎస్ నేత పెద్దాల నర్సింహ్మా యాదవ్‌లు లాస్య విజయానికి సంపూర్ణ మద్దతు తెలుపుడం, సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ఆసరా పిం ఛన్లు, రైతు బంధు వంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధితో ప్రజలు తమకు ఓట్లు వేశారని తామే విజయం సాధిస్తా మని లాస్య అనుచరులు చర్చించుకుంటున్నారు. అదే విధంగా బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ గత 15 సంవత్స రాల నుంచి కంటోన్మెంట్‌లో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో నియోజకవర్గంలోని అన్ని వార్డులలో, బస్తీలలో శ్రీగణేష్ సుపరిచితుడు ఆయన గెలుపుకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, సదా కేశవరెడ్డి, బానుక నర్మధ మల్లికార్జున్, బిజెపి నేత బి.ఎన్.శ్రీనివాస్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జె.రామక్రిష్ణ, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉద్యోగి పరశరాములు, బిజెపి అభ్యర్థి శ్రీగణేష్ విజయానికి అహర్నిశలు కృషి చేశారు. దీంతో కంటోన్మెంట్‌లో తామే విజయం సాధిస్తామని బిజెపి నాయకులు, శ్రీ గణేష్ వర్గీయులు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.వి.వెన్నెల గద్దర్ తన తండ్రి ప్రజా గాయకుడు గద్దర్ బిడ్డగా పేరు పొందడం, రాష్ట్రంలో ప్రభుత్వం మార్చాలని ప్రజలు నిర్ణయించుకొని తమకే ఓటువేశారని, తమ గెలుపుకు అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించారని, ముఖ్యంగా ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు తమకే మద్ధతు తెలిపారని, అందు వల్ల ఈఎన్నికల్లో తాము విజయం సాధిస్తామని వెన్నెల వర్గీయులు వ్యక్తం చేస్తున్నారు.

**విశ్రాంతి తీసుకుంటున్న అభ్యర్థులు..** సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల నుంచి వివిధ పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులు, తమ కార్యకర్తలను వెంట పెట్టు కొని రాత్రింభవళ్ల వారి వారి గెలుపుకోసం పాటుపడ్డారు. గురువారం సాయంత్రం ఎన్నికలు ముగియడంతో శుక్ర వారం ఆయా పార్టీల నుంచి పోటీ చేసిన పద్మారావు గౌడ్ బిఆర్ఎస్, ఆదం సంతోష్ కుమార్ కాంగ్రెస్, మేకల సారంగపాని బిజెపి, అదే విధంగా కంటోన్మెంట్ నియోజ కవర్గం నుంచి పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.వి.వెన్నెల గద్దర్‌లు శుక్రవారం ఎలాంటి కార్యక్ర మాల్లో పాల్గొనకుండా వారి వారి ఇండ్లలో ్లనే ఉంటూ విశ్రాంతి తీసుకొని పోలింగ్ సరలి, ఓట్లపై మదిలో సర్వే చేసుకుంటూ ఆలోచనలో పడ్డారు.

# లక్ష్మణేశ్వర స్వామి ఆలయం కమిటి మాజీ చైర్మన్ మృతి

చార్మినార్, డిసెంబరు 1 ప్రభాతవార్త : పాతబస్తీ ఛత్రినాక సమీపంలోని శివగంగానగర్ శ్రీ లక్ష్మణేశ్వర స్వామి ఆలయం కమిటి మాజీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నారావు కులకర్ణి (78) మృతి పట్ల పాతనగరానికి చెందిన పలువురు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. చార్మినార్ నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్,లాల్‌దర్వాజ శ్రీ మహాకాంళీ దేవాలయం కమిటి ప్రతినిధి అరవింద్ కుమార్ గౌడ్‌తో పాటు పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలు దేవాలయాల కమిటీల ప్రతి నిధులు అ న్నారావు కులకర్ణి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.కాగా నాలుగు రోజుల క్రితం అన్నా రావు కులకర్ణి సతీమణి అనార్యోగంతో మృతి చెందారు. నాలుగు రోజులవ్యవధిలోనే భార్య భర్తలిద్దరు మృతి చెందటంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గెలుపు ఓటములపై తర్జన భర్జనలు

## మల్కాజిగిరి పార్టీలలో కనపడని గెలుపు ధీమా.. ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్‌లో కొంత ఉత్సాహం

అల్వాల్, డిసెంబరు 1 ప్రభాతవార్త: మల్కాజిగిరి రాష్ట్ర వ్యాప్తంగా వార్తలులో నిలిచిన నియోజకవర్గం. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ నాయకత్వంపై ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి.మైనంపల్లిని ఓడించడానికి అధికార పార్టీ సర్వశక్తులు ఒడ్డింది. ఎన్నికల రణ రంగం ముగిసిన నేపథ్యంలో గెలుపు ఓటములపై పార్టీలలో తర్జన భర్జనలు కొనసాగుతున్నాయి. కచ్చితంగా గెలుస్తున్నామనే ధీమా ప్రధాన పార్టీలులో ఎక్కడా కానరావడం లేదు. కాంగ్రెస్‌కు అనుకూల ఫలితాలు వస్తాయని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్‌లో కొంత వరకు ఉత్సాహం కనపడుతుండగా ఎక్కడో తెలియని భయం వారిలో ఉంది. ప్రధానంగా బస్తీ ఓటర్లు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని పార్టీ అంతర్గత చర్చలులో కనిపించింది. కాంగ్రెస్ పరి స్థితి ఇలా ఉండగా బిఆర్ఎస్‌లో గెలుపై ధీమాగా ఉన్నట్లు ఎక్కడా లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా ఉందని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్న నేపథ్యంలో నేతలు కార్యకర్తలులో అయోమయం కనపడుతోం ది. యువత, కాలనీ వాసులు ఈసారి ఓటింగ్‌కు భారీగా వచ్చిన కారణంగా గెలుపు తమను వరించే అవకాశాలు ఉన్నాయనేది భారతీయ జనతాపార్టీ వాదనగా ఉంది. ఈ పార్టీలోనూ గెలుపుపై స్పష్టత లేని పరిస్థితి. మూడు ప్రధాన పార్టీలు ఓటింగ్ సరళిని బట్టి ఎక్కడ ప్లస్ ఎక్కడ మైనస్ అనే కూడికలు తీసివేతలులో మునిగి ఉన్నాయి. బూత్‌లు వారీగా ఎజెంట్‌లు నుంచి సమాచారం సేకరిస్తున్నాయి. అనుకూల ప్రాంతాలు అనుకూ లంగా లేని వాటిపై లెక్కలు వేసుకుంటున్నారు. ఓటింగ్ సరళిని బట్టి త్రిముఖం తప్పనది ఎవరి గెలిచిన అత్యల్ప మెజారిటీతో బయట పడతారనే వాతావరణం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ హవా ఉందనే అంచనాలు నిజమైతే కాంగ్రెస్ వియజ తీరాలకు వెళ్ళే అవకాశాలు మెండుగా ఉంటాయి. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతానికి 2023 పోలింగ్‌కు పెద్దగా వ్యత్యాసం కనిపించడం లేదు. 2018 ఎన్నికలులో 53.08 శాతం ఓటింగ్ నమోదు కాగా ప్రస్తుతం 53.99 శాతం ఉంది. కేవలం .83 శాతం ఓట్లు అదనంగా పోల్ అయ్యా యి. 2018 ఎన్నికలులో బిఆర్ఎస్ తరుపున పోటీ చేసిన మైనంపల్లి హనుమంతరావుకు 55.49 శాతం, బిజెపి రామచంద్రరావుకు 19.31 శాతం, టిజెఎస్‌కు చెందిన దిలిప్ కుమార్‌కు 16.33 శాతం ఓట్లు లభించాయి. మైనంపల్లి హనుమంత రావు సుమారు 73,698 ఓట్లు మెజారిటీతో విజయం సాధించడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు ఉన్నాయనే మీడి యా కథనాలుతో గత ఎన్నికలు కంటే సగానికి మెజారిటీ తగ్గినా గెలుపు తమదే అన్న అంచనా లను కాంగ్రెస్ వేసుకుంటోంది. మైనంపల్లి బిఆర్ఎస్‌లో ఉండగా మద్దతుగా నిలిచిన వారిలో కొంత శాతం టర్న్ ఉన్నా కలిసి వస్తుందనేది వారి ఆలోచన. కాంగ్రెస్ హవా, సొంత ఇమేజ్ లెక్కలు పక్కగా ఉంటే మైనంపల్లికి విజయావకాలు ఉంటాయి. విజయంపై బిఆర్ఎస్ పైకి గంభీరం గా ఉన్నా అంతర్గతంగా ఏదో తెలియన భయం ఉంది. నియోజకవర్గంలోని బస్తీల ఓట్లు అధికంగా బిఆర్ఎస్‌కు వచ్చాయనడంలో ఎటువంటి సందేహం లేదు. కేవలం బస్తీలు ఓట్లుతోనే గెలుపు సాధ్యం అవుతుందా అనేది కూడా అనుమానమే. కాంగ్రెస్ వైపు ఈ ఓటర్లు చూపు ఎంతో కొంత ఉంటుందనేది వాస్తవం. కాలనీ వాసులు, యువ ఓటర్లకు సంబంధించి బిజెపి వైపు మోగ్గు ఉంటుందనేది విస్పష్టం.

# గెలుపు ధీమాపై ఉత్కంఠ!

- విజయంపై అంచనాకు రాలేకపోతున్న అభ్యర్థులు
- బూత్‌ల వారీగా ఓటింగ్ విశ్లేషణ
- బూత్‌ఇంచార్జ్‌లు, నేతలతో సమీక్షా సమావేశాలు
- లీడర్లను గందరగోళానికి గురిస్తున్న సర్వేలు

**నగర శివారులోని ఓ నియోజకవర్గానికి ఒక ప్రధానపార్టీ అభ్యర్థిగా ఆపేరును ప్రకటించగానే కార్యకర్తలు, స్థానికుల్లో చాలామంది విజయం పక్కా అనే నిర్ణయానికి వచ్చారు. కానీ ఆ అభ్యర్థికి అనుకూలంగా ఓటర్లున్నా.. వారిని పోలింగ్ కేంద్రం వరకూ తరలించడంలో కింది స్థాయి కేడర్ వైఫల్యం చెందినట్లు భావిస్తున్నారు. ఇప్పటివరకు మెజార్టీపై అంచనాలు వేసుకున్న అనుచరగణం.. ప్రస్తుతం ఎలాగైన బయటపడితే చాలానే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది.**

హైదరాబాద్, డిసెంబరు 1,ప్రభాతవార్త: గెలుపుపై ధీమా ఉన్నా..మౌనంగా ఓటేసిన ఓటరు మనసులో ఏముందో తెలుసుకోలేక అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. ఎన్నికల ప్రచారంలో ఓటరు నాడి తెలియక తికమక పడ్డ పార్టీలు ..పోలింగ్ అనంతరం ఎవరివైపు మొగ్గు చూపారనేది తేల్చుకోలేకపోతున్నారు. గురువారం పోలింగ్ ముగిశాక ..శుక్రవారం అధికశాతం అభ్యర్థులు బూత్‌లవారీగా ఓట్ల కూడికలు.. తీసివేతల పనుల్లో నిమగ్నమయ్యారు. ఊరిస్తున్న విజయం దక్కుతుందా.. లేదా?అనేఅంశంపై కసరత్తు చేస్తున్నారు. గెలిచేందుకు ఉన్న అనుకూలతలు, ఓటమికి గురిచేసే ప్రతికూలతలను లెక్కగడుతున్నారు. ముఖ్యంగా నగర శివారల్లలోని పలు నియోజకవర్గాల్లో ఊహకందని ఉత్కంఠ నెలకొంది. ఉప్పల్,ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్,మేడ్చల్, మల్కాజ్‌గిరి నియోజకవర్గాల్లో కొందరు అభ్యర్థుల అనుచరులు ఓటింగ్ సరళిని అంచనా వేసేందుకు సర్వేలు నిర్వహించారు. డివిజన్‌కు 50-60 మంది ఓటర్ల నుంచి అభిప్రాయం సేకరించినట్లు సమాచారం. మహిళలు, పరుషులు, యువత,వృద్ధులు ఎటువైపు మొగ్గుచూపారనే వివరాలు రాబట్టినట్లు తెలిసింది. మూడు సెగ్మెంట్లలో సామాజికవర్గాల వారీగా ఎవరెవరికి ఓట్లు పోలయ్యాయనే వివరాలను లెక్కగట్టినట్లు తెలుస్తుంది. అలాగే పాతబస్తీలోని మూడుస్థానాల్లో పరిస్థితులు తారుమారు అవుతాయంటూ సోషల్‌మీడియాలో జోరుగా ప్రచారం సాగుతుంది. దీంతో గెలుపుపైన ధీమా ఉన్నవారిలోనూ ఒత్తిడి మొదలైనట్లు సమాచారం.

**ఎగ్జిట్‌పోల్స్‌లో పేరు లేకపోవడంతో ..** ఈసారి తనదే గెలుపు అని భావించిన అభ్యర్థులు పలుసర్వే సంస్థలు వెలువరించిన విజేతల జాబితాలో తనపేరు లేకపోవడంతో పలువురు అభ్యర్థులు ఇబ్బందులకు గురవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా ప్రధాన పార్టీలకు చెందిన కీకల నేతలు బరిలో ఉన్న స్థానాల్లో పోరు రసవత్తరంగా జరిగింది. పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ కొన్ని సానుకూల అంచనాలతో తనకు విజయం తథ్యమని పోలింగ్ ముగిశాక భావించారు. తీరా ..ఇప్పుడు పోలింగ్ కేంద్రాల వారీగా గణాంకాలు విశ్లేషించి ..చూస్తుంటే గెలుపు కష్టమనే అలోచనలు వచ్చినట్లు తెలుస్తుంది.

**ఎవరి అంచనాలు వాళ్లవి..మ** ఓటింగ్ సరళి ఎలా ఉన్నా ఎవరికి అంచనాలు వారికున్నాయి. కొన్నిచోట్ల పోలింగ్ శాతం తగ్గడం తమకు లాభం చేస్తుందని బిఆర్ ఎస్ శ్రేణులు అశాభావం వ్యక్తం చేస్తున్నాయి. వ్యతిరేక ఓటుతగ్గి ..అనుకూల ఓట్లు శాతం పెరిగిందంటూ లెక్కలు తేల్చుతున్నాయి. బస్తీవాసులు,వృద్దులు, మహిళల ఓట్లు గంపగుత్తగా తమకే పడ్డాయంటూ పేర్కొంటున్నాయి. కాంగ్రెస్,బిజెపి నేతలు పోలింగ్ సరళి తమకే అనుకూలంగా ఉందంటూ స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ, అభ్యర్థులపై వ్యతిరేక ఓట్లు తమకే పడ్డాయంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. యువత, విద్యావంతులు, ఉద్యోగులు తమకే మద్దతు తెలిపారని తేల్చి చెబుతున్నారు.

## జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు : సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట పట్టణ శివారులోని పొన్నాల ఇందూర్ ఇంజనీరింగ్ కళాశా లలో ఈనెల 3న అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున కౌంటింగ్ కేంద్రంతో పాటు జిల్లా లోని గ్రామాల్లో, పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, కౌంటింగ్ సజావుగా నిర్వ హించేందుకు 3న ఉద యం 6 గంటల నుంచి 4న ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ శ్వేత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నలుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ గుంపులు, గుంపులుగా తిరగొద్దన్నారు. పార్టీ జెండాలు, పార్టీ కం డువాలు, గుర్తులు, ఫ్ల కార్డు ప్రదర్శించొద్దన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. అభ్య ర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల ప్రవర్తన నియమావళిని విధిగా పాటిం చాలన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి నిబంధనలు ఉల్లంఘిస్తే నేరంగా పరిగణించి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.



గీతంలోని స్ట్రాంగ్‌రూంకు సీల్ వేస్తున్న కలెక్టర్, రిటర్నింగ్ అధికారి

## గీతం యూనివర్సిటీకి తరలిన ఈవీఎంలు
### స్ట్రాంగ్ రూం వద్ద భారీ బందోబస్తు

**జహీరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** జిల్లాలోని పటాన్‌చెరు మండలం రుద్రారం వద్ద గల గీతం యూనివర్సిటీకి గురువారం జరిగిన శాసన సభ ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలను భారీ బందోబస్తు మధ్య జహీరాబాద్ శాసన సభ స్థానాల్లోని పోలింగ్ కేంద్రాల నుంచి రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు, డిఎస్‌పి వి రఘు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్య తరలించారు. రుద్రారంలోని స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలను ఎన్నికల అభ్యర్థుల ఏజంట్ల సమక్షం లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అబ్జర్వర్ పవన్‌కుమార్, రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు, డిఎస్‌పి వి రఘు సమక్షంలో స్ట్రాంగ్ రూంలకు శీలు వేశారు.

## జిల్లాలో 76.99 శాతం ఓటింగ్
### అత్యధికంగా అందోల్-అత్యల్పం సంగారెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 1, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగిన పోలింగ్‌లో జిల్లా వ్యా ప్తంగా ఉన్న 5 శాసన సభ స్థానాల్లో 76.99 శాతం (13లక్షల 93వేల 711 మంది ఓట్లకు గాను 10లక్షల 73వేల 14 మంది ఓటర్లు) పోలింగ్ జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ తెలిపారు. జిల్లాలోని 5 శాసన సభ స్థానాల్లో జరిగిన పోలింగ్‌లో అత్యధికంగా అందోల్ నియోజకవర్గంలో 2లక్షల 49వేల 248 మంది ఓట్లు ఉండగా 2లక్షల 11వేల 364 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని జిల్లాలో అత్యధికంగా పో లింగ్ జరిగిన నియోజకవర్గంగా నిలిచింది. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గంలో 3లక్షల 97వేల 237 మంది ఓట్లకు గాను 2లక్షల 76వేల 510 మంది ఓటర్లు (69.61 శాతం) ఓటును వినియోగించుకుని జిల్లాలో పోలింగ్ శాతంలో ఆఖరి స్థానంలో నిలి చింది. అయితే జహీరాబాద్ నియోజకవర్గంలో 2లక్షల 70వేల 785 మంది ఓటర్లు ఉండగా 2లక్షల 7వేల 748 మంది ఓట్లను (76.72 శాతం)సద్వినియోగం చేసుకోగా నారాయణఖేడ్ నియో జకవర్గంలో 2లక్షల 31వేల 188 మంది ఓటర్లు ఉండగా 1లక్ష 92వేల 418 మంది (83.23 శాతం), సంగారెడ్డి నియోజకవర్గం లో 2లక్షల 45వేల 253 ఓట్లకు గాను 1లక్ష 84వేల 975 (75.42 శాతం) మంది తమ ఓట్లను సద్వినియోగం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ పేర్కొన్నారు.

## ఘనంగా మహా మృత్యుంజయ



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## హోమం..రుద్రాభిషేకం

**రామాయంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** రియల్ వ్యాపారి, జహీరాబాద్ పట్టణానికి చెందిన స్వర్ణకార సం ఘం నాయకుడు నాగభూషణచారి ఆధ్వర్యంలో పురోహితులు చౌడి రవితేజ్ బృందం సభ్యులు శుక్రవారం నాడు వివిధ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గత కొద్దిరోజుల నుండి రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గల గొల్పర్తి గ్రామ శివారు వద్ద పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి పాటకులకు విధితమే...అందులో భాగంగానే శుక్రవారం నాడు కుంకుమపూజ, గోవుపూజ, రుద్రాభిషేకం, గణపతి మూల మంత్రం, హోమం, మహామృత్యుంజయ సంపుటి హోమం, సు దర్శన మూల మంత్రం హోమం, లక్ష్మీ మూలమంత్ర హోమం, మన్యుసూక్త హోమం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈకార్యక్రమంలో వై.రమేష్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

## అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి

**రామాయంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** మలిదశ తెలంగాణ ఉద్యమ మొట్టమొదటి అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టన్న ముది రాజ్‌గారి 14వ వర్ధంతిని రామాయంపేటలో అశ్విని శ్రీనివాస్ ముదిరాజ్ గారు ఏర్పాటు చేశారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి రామాయంపేట ముదిరాజ్ సంఘం నాయకులు హాజరై కిష్టన్న గారి ఆత్మ బలిదానం చేసుకున్న విధానమును వివరించి, తెలం గాణ అంటే కిష్టన్నకు ఎంతో ఇష్టమని, తెలంగాణలో విద్యార్థులు ఉద్యోగాలకు దూరమవ్వకూడదంటే తెలంగాణ రావాల్సిన అవసరం కచ్చితంగా ఉందని ఆనాడే కిష్టన్న గుర్తించారని అన్నారు. అలాగే వ్యవసాయం అభివృద్ధి చెందాలన్న, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవసరమని ఆనాడే గుర్తించిన కిష్టన్నగారు ఆత్మబలిదానం చేసుకోవడం జరిగిందని అన్నారు. కనుక ఇలా బలిదానాలు చేసుకున్న అమరవీరులను గుర్తుచేసుకోవాల్సిన అవ సరం యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉందని ఈ సంద ర్భంగా వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం ఆంజనేగులు,



చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# ఘట్‌కేసర్ మున్సిపల్‌లో 62.35 శాతం పోలింగ్ -మండలంలో 68 శాతం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మేడ్చల్ నియోజకవర్గంలో 54.62 శాతం పోలింగ్ నమోదు కాగా ఘట్‌కేసర్ మున్సిపాలి టీలో 62.35 శాతం, ఘట్‌కేసర్ రూరల్ మండలంలో 68 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఘట్‌కేసర్‌రూరల్ మండలంలోని 11 గ్రామపంచాయతీలో 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 40,267 మంది ఓటర్లకు గాను 20,474 మంది పురుషులు, 19,790 మంది మహిళలు మరో ముగ్గురు థర్డ్‌జెండర్లు(టీజీ) ఉండగా 27,456 మంది (68శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం పరిధిలోని 18 వార్డులలో 33 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 29,970 మంది ఓటర్లు ఉండగా వీరిలో 15,131 మంది పురుషులు, 14,838 మంది మహిళలు, ఒకరు టీజీ ఉన్నారు. వీరిలో 18,686 మంది (62.35శాతం) ఓటు వేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా ఉదయం 11 గంటల వరకు 40 శాతం ఓటింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డు ఉన్న ఓటర్లను మాత్రమే లోపలికి అనుమతిచ్చారు. ఒక్కో పోలింగ్ బూతుకు ఒక ఈవీ ఎం యంత్రాన్ని, వివి ప్యాట్ ఐదుగురు చొప్పున సిబ్బందిని వినియోగించారు. ఘట్‌కేసర్ రూరల్ మండలంలో తహశీల్దార్ కృష్ణ ఎన్నికల నిర్వహణ బాధ్యతలు నిర్వహించగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో కమీషనర్ సాబేర్‌ఆలీ ఎన్నికలు నిర్వ హించగా సెక్టోరియల్ అధికారులుగా ఎం.ఎ.బాసిత్, సిహెచ్.రవిప్రసాద్, కె.రాధా కృష్ణ, వైశంపై, నారాయణరెడ్డిలు వ్యవహరించారు. ఓటు హక్కు వినియోగించు కునేందుకు వృద్ధులు, వికలాంగులకు వీల్‌చైర్స్‌ను ఏర్పాటు చేశారు. రాచకొండ పోలీసు అధికారుల పర్యవేక్షణలో పోలింగ్‌కు తగిన బందోబస్తు కల్పించారు. కొం డాపూర్‌లో పోలింగ్ బూతు వద్ద ప్రచారం చేస్తున్నారనే ఆరోపణతో కొద్దిసేపు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య సేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలిం గ్ సిబ్బంది బీఆర్ఎస్ నాయకులకు సహకరిస్తున్నారని మాజీ ఉపసర్పంచ్ మచ్చేం ధర్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఒక ఏసీపీ, ఇద్దరు ఇన్స్పె క్టర్లు, 11 మంది ఎస్ఐలు, 250 మంది పీసీలతో పాటు 4 సెక్షన్ల సీఐఎస్ఎఫ్, ఒక ఆర్‌పీఎఫ్ బలగాలతో పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్ఐలు అశోక్, శ్రీకాంత్, శేఖర్‌లు బందోబస్తు కల్పించారు. సమస్యాత్మకమైన పలు పోలింగ్ కేంద్రాలను మల్కాజ్‌గిరి డీసీపీ జానకి పరిశీలించి ఇన్స్పెక్టర్ మహేందర్‌రెడ్డి ద్వారా ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. ఘణాపూర్‌లోని రెండు పోలింగ్ బూత్‌లను ఆమె సంద ర్శించగా ఇక్కడ బూత్‌నంబర్ 324లోని 835 ఓట్లకు గాను 608 ఓట్లు పోల్‌కా గా బూత్‌నంబర్ 325లో 952 ఓట్లకు గాను 727 మంది ఓటర్లు ఓటు వేశారు. సమస్యాత్మక కేంద్రమైన ఘణాపూర్‌లో మొత్తం 1,787 ఓట్లకు గాను 1.335 ఓట్లు 74 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. మేడ్చల్ నియోజకవర్గంలో మొత్తం 6,37,838 మంది ఓటర్లు ఉండగా 3,96,030 మంది (55 శాతం) ఓట్లు పోలయ్యాయి. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ బాలాజీనగర్ హరిజనవాడ పాఠశాలలోని పోలింగ్‌కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొండాపూర్ పోలింగ్ కేంద్రంలో సినీనటుడు ధర్మారెడ్డి ఓటు వేశారు. పోలింగ్ అనంతరం కీసర మండలంలో బోగారంలోని హోలీమేరీ కళాశాలలో ఏర్పాటు చేసిన మేడ్చల్ డీఆర్‌సీకి పోలింగ్ అధికారులు, సిబ్బంది, పోలీసులు ఈవీఎంలు, కంట్రోల్‌యూనిట్లు, వీవీ ప్యాట్లు పోలింగ్ ఏజెంట్ల సమ క్షంలో సీల్ చేసి బస్సులో డీఆర్‌సీ తరలించారు. కాగా బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి అనుచరులు ఓటు వెయ్యి చొప్పున, కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ అనుచరవర్గం ఓటుకు ఐదువందల చొప్పున డబ్బులు పంపిణీ చేసినట్లు సమాచా రం. ఎన్నికల సంఘం పలు నిఘా బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వ హించినప్పటికి ఆయా పార్టీల కార్యకర్తలు గ్రామాల్లో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడం గమనార్హం. డబ్బుల పంపిణీని అరికట్టడంలో అధికారులు, పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలయ్యారనే విమర్శలు వచ్చాయి. ఘట్‌కేసర్, కొండా పూర్, ఎన్ఎఫ్‌సీనగర్ కేవీ, ఎదులాబాద్, చౌదరిగూడ, వెంకటాపూర్, ఘణాపూర్, మర్రిపల్లిగూడలో ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రాల సమీపంలోనే ప్రచారం చేశారు.

## ఎన్నికలపై తగ్గిన ఆసక్తి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం నిర్వహించిన పోలింగ్‌లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు గానూ గజ్వేల్ మిన హా మహిళలే ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకు న్నారు. జిల్లాలోని 1151 బూత్‌లకు గానూ 9,48,664 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉం డగా 7,87,871 మంది ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. పురుషులు 468422 మంది ఓటర్ల కు గానూ 3,92,014 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 76408 మంది ఓటింగ్ దూరం గా ఉన్నారు. మహిళలు 4,80,166 మంది ఓటర్లు ఉం డగా 3,95,816 మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. 84,350 ఓటింగ్ మహిళలు దూరంగా ఉ న్నారు. జిల్లాలో ఇతరులు 41 మంది తమ ఓటు హ క్కును వినియోగించుకున్నారు. కాగా జిల్లాలో 1,60,758 మంది ఓటింగ్ దూరంగా ఉన్నారు. సిద్దిపేట నియోజ కవర్గంలో 233733 మంది ఓటర్లు ఉండగా అందులో 1, 78,420 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 1,5346 మంది ఓటర్లు ఉండగా 88673 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 1,18317 మంది గానూ 89710 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇతరులు 70 మందికి గానూ 37 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గజ్వేల్ మొత్తం ఓటర్లు 2,74654 మందికి గానూ 2,31086 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో పురుషులు 1,36294 మందికిగానూ 1,15892 మంది, మహిళలు 1,38353 మందికి గానూ 1,15191 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుస్నాబాద్ ని యోజకవర్గంలో 2,42177 మంది ఓటర్లు ఉండగా 2,04999 మంది ఓటు హక్కును వినియోగించుకున్నా రు. పురుషులు 1,19761 మంది గానూ 1,01898 మం ది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 1,22412 మందికి గానూ 1,03100 మంది ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు
### జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, డిసెంబర్1 ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి భద్ర తలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (డిసెంబర్ 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

## స్ట్రాంగ్ రూంలకు చేరిన బ్యాలెట్ యూనిట్లు
### అర్ధరాత్రి వరకు జేఎన్టీయూకు ఈవీఎంలు

**పుల్కల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** అందోల్ శాసన సభ స్థానానికి గురువారం జరిగిన పోలింగ్‌కు సంబంధించి ఈవీఎం లను గురువారం రాత్రి వరకు జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు తలరించారు. నియో జక వర్గంలోని 313 పోలింగ్ కేంద్రాలలో గురువారం శాసన సభ ఎన్నికలు జరిగిన విషయం పాఠకులకు విధితమే. జెఎన్టీ యూ కళాశాల నుంచి శుక్రవారం తెల్లవారు జామున ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో భారీ బందోబస్తు మధ్య పటా న్‌చెరు మండలంలోని రుద్రారంలో గల గీతం యూని వర్సి టీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు అందోల్ ఎన్నికల రిట ర్నింగ్ అధికారి పాండు, డిఎస్‌పి బాలాజీ నాయక్‌ల పర్యవే క్షణలో తరలించారు. అభ్యర్థుల ఏజంట్ల సమక్షంలో అధికా రు లు స్ట్రాంగ్ రూంలో (లెక్కింపు కేంద్రం) సామాగ్రిని భద్రపర్చి సీల్ చేశారు.

# గజ్వేల్‌లో సెంటిమెంట్ కొనసాగేనా?




**ఎగ్జిట్ పోల్స్‌తో బిఆర్ఎస్ గుండెల్లో గుబులు**
**గజ్వేల్‌లో చరిత్ర సృష్టించనున్న ఎన్నికల ఫలితాలు**
**అంతుపట్టని ప్రజల నాడి**
**ఈ నెల 3న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం**

**గజ్వేల్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో అందరి చూపు గజ్వేల్ నియోజకవర్గంపైనే ఉంది. గజ్వేల్ నియోజ కవర్గంలో రాష్ట్రాన్ని శాసించే హేమా హేమీలు బరిలో దిగగా బిఆర్ఎస్ పార్టీ నుండి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, బిజెపి నుండి ఈటల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నుండి తూంకుంట నర్సారెడ్డిలు బరిలో దిగడంతో పోటీ తీవ్రత రమైంది. ఇదిలా ఉండగా 1957 నుండి 2018 వరకు గజ్వేల్ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ఆనవాయితీ ఉం దని, నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గెలిచినా లేక బిజెపి అభ్యర్థి ఈటల రాజేం దర్ గెలిచినా రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ మొత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రచారం కావడంతో గజ్వేల్ నియోజకవర్గం సెంటిమెంట్ కొనసాగుతుందా లేదా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి గెలిచే అవకాశాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావడం తథ్యమని, గజ్వేల్ నియోజకవర్గ ప్రజల నాడి ఎటువైపు ఉందో సర్వేలకు అంతుచిక్కడం లేదని విశ్లేషకులు చెప్పున్నారు. రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపు ఉండడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గుండెల్లో గుబులు పుడుతున్నట్లు పలువురు అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్‌లో విజయం సాధిస్తే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018లో సిఎం కెసిఆర్ గజ్వేల్ నుండి పోటీ చేయగా 58,290 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా ప్రస్తుతం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ఇక్కడి నుండి పోటీ చేయడంతో ఎవరిది గెలుపు అనేది అంతుపట్టడంలేదు. ఏదిఏమైనా గజ్వేల్‌లో సెంటిమెంట్ కొనసాగితే మాత్రం మరోసారి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు విజయం సాధిస్తే మూ డోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి
### -గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, దైవ భక్తితోనే ముక్తి లభిస్తుందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్య కాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో సామూహిక వాసవి కన్యకాపరమేశ్వరి పారాయణంతో పాటు అమ్మవారికి లక్ష గాజులతో అలంకరించి ప్రత్యేక పూజ లు, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్య క్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఆర్యవైశ్యులు అంద రూ కన్యకాపరమేశ్వరి పారాయణంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆర్యవైశ్య ఆరాధ్య దైవం వాసవి కన్యకాపరమేశ్వరి పారాయణం వల్ల అంతా మంచి జరుగుతుందని అన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడు ఎర్రం శ్రీని వాస్, ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, నంగునూరి సత్యనా రాయణ, తోట బిక్షపతి, అంతునూరి శివకుమార్, నాగేందర్, ప్రకాష్, మెట్రాములు, శేఖర్, కైలాస ప్రశాంత్, వెంకటేష్, సిద్ది నవీన్, అంజయ్య, కృష్ణమూర్తి, సిరిపురం సత్యనారాయణ, ప్రసాద్,మనోహర్, ఆర్యవైశ్య మహిళలు, పాల్గొన్నారు.

# తనిఖీలో రూ.5కోట్ల 27లక్షల 42వేలు జప్తు

**- రూ.3 కోట్ల 44లక్షల 22వేల రూపాయలు విడుదల**
**జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్**

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 1, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురస్కరిం చుకుని జిల్లా వ్యాప్తంగా ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 5కోట్ల 27లక్షల 42వేలు 852రూపాయలను పోలీసులు సీజ్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం...పోలీసులు జప్తు చేసిన డబ్బులకు సంబంధించి బాధితులు సరైన పత్రాలు అందచేయడంతో 3కోట్ల 44లక్షల 22వేల 338 రూపాయలను విడుదల చేశామన్నారు. జిల్లాలోని 5 శాసన సభ స్థానాల్లోని అందోల్ నియోజకవర్గంలో 12 కేసులలో 19లక్షల 80వేల 20 రూపాయలు జప్తు చేయగా 11 మంది బాధితులకు సంబంధించి 18 లక్షల 50వేల 20 రూపాయలను విడుదల చేశామన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 41 కేసులలో 1 కోటి 45లక్షల 23వేల 430 రూపాయలను జప్తు చేయగా 39 మందికి సంబంధించిన 97లక్షల 97వేల 430 రూపాయలను విడుదల చేశామన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 29 కేసులలో 56లక్షల 15వేల 988 రూపాయలను జప్తు చేయగా 27 మందికి సంబంధించిన 54లక్షల 65వేల 590 రూపాయలను విడుదల చేశామ న్నారు.

పటాన్‌చెరు నియోజకవర్గంలో 46 కేసులలో 2 కోట్ల 19వేల 69వేల 604 రూపాయలను జప్తు చేయగా 40 కేసులకు సంబంధించి 86లక్షల 55వేల 590 రూ పాయలను బాధితులకు అందించామన్నారు. 11 కేసులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించనందున 1కోటి 83లక్షల 20వేల 514 రూపాయలను విడుదల చేయ లేదన్నారు. బాధితులు సరైన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సమర్పించి తమ నగదును తీసుకుపోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు.

# మెదక్ జిల్లాలో ఓటెత్తిన ఉత్సాహం



కలెక్టర్ రాజర్షిషాను పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**రాష్ట్రంలోనే అత్యధికంగా పోలింగ్ శాతం నమోదు**
**జిల్లా అధికార యంత్రాంగానికి శుభాకాంక్షలు**
**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**

**మెదక్ అర్బన్, డిసెంబర్1 ప్రభాతవార్త:** జిల్లాలో పోలింగ్ శాతం పెంచేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజ ర్షిషా కృషి చేసి పోలింగ్ శాతం నమోదులో మెదక్‌ను రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిపారని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. శుక్రవారం టీఎన్జీవో అధ్యక్షులు తన బృందంతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకునేలా అధికా రులు ప్రజలకు వివరిస్తూ ఓట్లలో చైతన్యం తెచ్చేలా వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత, ఈవీఎం, వీవీ ప్యాట్లపై అవగా హన కల్పించారన్నారు. బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలు, మార్కెట్ యార్డులు, విద్యాసంస్థల్లో సాంస్కృతిక కళాజాత కార్యక్రమాలు, టీఎన్జీవో ఆధ్వర్యంలో ఉద్యోగులకు అవగా హన సదస్సులు నిర్వహించడంతో పోలింగ్ శాతం పెరిగిం దన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి మినికి రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాం డ్ల అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. ఇక్బాల్ పాషా, సంయుక్త కార్యదర్శి పోతురాజు శంకర్, మెదక్ యూనిట్ కార్యదర్శి ఆరెల్ల రామాగౌడ్ తదితరులు ఉన్నారు.

# అందోలు హస్తగతమేనా?

**గెలుపు ధీమాలో కాంగ్రెస్ శ్రేణులు**
**సైలెంట్ ఓటింగ్‌పైనే గులాబీదళం ఆశలు**
**పోలింగ్ కేంద్రాల వారీగా బేరీజు వేసుకుంటున్న నేతలు**

**జోగిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పటినుంచి మొదలుకొని ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం అనంతరం కూడా అందోలు నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ప్రత్యేకస్థానం ఉంది. ఇక్కడి గెలుపొందిన పార్టీయే రాష్ట్రం లో అధికారం చేపట్టడం జరుగుతూ వస్తుంది. ఈ సం దర్భంలో అందోలులో ఎవరు గెలుపొందుతారనే విషయ మై జోరుగా చర్చ సాగుతంది. గురువారంనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగియటంలో బరిలో ఉన్న అభ్యర్థులు గెలుపుఓటములపై బేరీజు వేసుకుంటున్నారు. గత ఎన్ని కలతో పోలిస్తే ఈసారి ఐదుశాతం వరకు పోలింగ్ తగ్గింది. గత ఎన్నికల సమయంలో స్థానిక నినాదం ప్రభావం ఎక్కువగా ఉండటంతో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు. బిజెపి నుంచి ఓ వ్యక్తి బరిలో ఉన్నప్పటికీ కేడర్ లేకపోవ టంతో అందోలులో బిజెపి ప్రభావం ఏమంతలేదు. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోరు నెలకొంది.

### గతానికి భిన్నంగా వ్యూహం

ఈసారి ఎన్నికల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి పక్కా వ్యూ హంతో వ్యవహరించారు. ఎక్కడా ఏ కార్యక్రమం నిర్వ హించినాకూడా పకడ్బందీగా నిర్వ హించినా ఆ కార్యక్ర మాలు విజయవంతం కావటంతోపాటు కార్యకర్తల్లో ఫుల్ జోష్ పెంచేవిధంగా చూసుకున్నారు. అంతేకాకుండా పార్టీ లో చేరికల విషయంలోకూడా ఆచితూచి వ్యవహరించారు. బిఆర్ఎస్ నుంచి పార్టీలోకి చేరేందుకు చాలామంది నాయ కులు సంసిద్ధత వ్యక్తం చేసినప్పటికీ కూడా పార్టీకి పక్కాగా ఉపయోగపడతారు, లాభం చేకూరు తుందనే వారిని మాత్రమే చేర్చుకున్నారు. ఒకవేళ ఎవరైనా నాయకుడిని చేర్చుకుంటేతమ పార్టీ నాయకులకు ఇబ్బంది కలుగుతుంది, పార్టీలో ఉన్నవారు పనిచేయకుండా ఉండే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందన్న సందర్భంలో, అలాంటి వారిని పార్టీలోకి చేరతామని సంప్రదింపులు చేసినాకూడా పార్టీలో చేర్చుకోలేదు. గతంలో ఇలాంటి పొరపాటు చేయ టంతోనే పార్టీలోని సీనియర్లు నాయకులు సరిగా పనిచేయ కపోవ టంతోనే ఆయన ఓటమిపాలు కావాల్సివచ్చింది. ఈ పరిస్థి తుల్లో అందుకు భిన్నంగా ఈ సారి వ్యవహరించారు. నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట మున్సిపాలిటీకి చెందిన టిఆర్ఎస్ కౌన్సిలర్లు కొంతమందిని పార్టీలో చేర్చుకోగా మ రో నలుగురు చేరడానికి సుముఖంగా ఉన్నప్పటికీ వారిని చేర్చుకోలేదు. అంతేకాకుండా మరికొంతమంద సీనియర్ నాయకులు కూడా కాంగ్రెస్‌లో చేరడానికి ప్రయత్నించినా వారిని పార్టీలోకి ఆహ్వానించలేదు. ఇలా పార్టీలో నాయ కులను చేర్చుకునే విషయం మొదలుకొని, నామినేషన్ల కార్యక్రమం నుంచ చివరికి రాహుల్‌గాంధీ సభ వరకు అన్ని కార్యక్రమాలు పక్కాగా నిర్వహించారు. దీంతో నియో జకవర్గ ప్రజల తీర్పు తమకే అనుకూలంగా ఉంటుందనే ధీమాలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. ఊహించినదానికన్నా ఎక్కువ మెజార్టీ వచ్చే అవకాశాలున్నాయని కాంగ్రెస్ నాయ కులు పేర్కొంటున్నారు.

### సైలెంట్ ఓటింగ్‌పైనే టిఆర్ఎస్ ఆశలు

నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యక్రమాలు సభలు, సమా వేశాలకు ధీటుగా బిఆర్ఎస్ వారు సభలు, సమావేశాలు నిర్వహించినా కూడా అనుకున్నస్థాయిలో అవి విజయవం తం కాలేవు. బిఆర్ఎస్ వారు కులాలవారీగా సమావేశాలు నిర్వహించారు. యువత ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ఇవన్నీ అంతంతమాత్రగానే జరటంతో ముఖ్యమం త్రి కేసిఆర్ సభపైనే వారు పూర్తి నమ్మకం పెట్టుకుని భారీ స్థాయిలో జన సమీకరణ చేశారు. అయితే ఈ సభ సక్సెస్ కావటం, బిఆర్ఎస్ అమలు చేస్తున్న పలు అభి వృద్ధిసం క్షేమ పథకాలపైనే బిఆర్ఎస్ నాయకులు ఆశలు పెట్టుకు న్నారు. కాంగ్రెస్ నాయకులది కేవలం మేకపోతు గాంభీర్య మేనని, గతంలోకూడా ఇలానే హంగామా చేశార ని, చివరి కి తామే గెలుపొందామని, ఈ సారి కూడా అదే తంతు రిపీట్ అవుతుందని, మంచి మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందటం ఖాయమని బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొం టున్నారు. మొత్తానికి గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు.

## బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మైనంపల్లి
### ఎంఎస్ఎస్ఓ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయం

**రామాయంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల సందర్భంగా తమ ఓటు హక్కును వినియో గించుకోవడానికి ఇంటి నుండి బయలుదేరిన భార్యాభర్తలకు రోడ్డు ప్రమాదం జరిగి భార్య మరణించడంతో విషయం తెలు సుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు శుక్రవారం నాడు ఆకుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వివరాల్లోకి వెళ్తే నిజాంపేట మండల చల్మెడ గ్రామానికి చెందిన గణేష్ అతని భార్య ఇద్దరు గురువారం నాడు మేడ్చల్ నుండి ద్విచక్ర వాహనంపై ఓటు హక్కు వినియోగించుకోవడానికి వస్తుండగా మార్గమధనయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గణేష్ భార్య లావణ్య(30) చనిపోవడం జరిగింది. అయితే విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతురావు మృతురాలి తల్లిగారు గ్రామమైన దామ రచెరువుకు వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారికి ధైర్యం చెప్పారు. అన్ని విధా లుగా కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎంఎస్ ఎస్ఓ ద్వారా లక్ష రూపాయల చెక్కును ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చౌదరి సుప్రభాత్‌రావు చేతుల మీదుగా ఇప్పిం చారు. ఆయన వెంట పార్టీ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎనిశెట్టి అశోక్, పిట్ల ప్రకాష్, కుమార్ సాగర్, కోనాపూర్ సాగర్, యుగేందర్‌రావు, దోమకొండ యాద గిరి, సుంకోజు దామోదర్, ఎనిశెట్టి సంతోష్ ఉన్నారు.

## వినియోగదారులకు నమ్మకాన్ని కలిగించడమే లక్ష్యం

**శామిర్‌పేట డిసెంబర్1,ప్రభాతవార్త :** వినియోగదారులకు గేమిం గ్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చే రీతిలో ప్రముఖ గేమ్ డెవ లపర్లను ఆన్ బోర్డింగ్ చేస్తున్నామని పూర్తిగా దేశం లోనే నిర్మిత మైన ఆండ్రాయిడ్ ఆధారిత మొబైల్ యాప్ స్టోర్ అయిన ఇండస్ యాప్‌స్టోర్ ప్రకటించింది.వినూత్నమైన చర్యగా డ్రీమ్ 11 ,నాజర టెక్నాలజీ,ఎ23 ,ఎంపిఎల్ తదితర ఇండస్ యాప్‌స్టోర్‌తో భాగ స్వామ్యం కుదుర్చుకున్నాయి.మరింత విస్తృ తంగా అందుబాటు లోకి తీసుకురాగలమనే నమ్మకాన్ని ధృఢంగా కలుగజేస్తుంది.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**యాచారం డిసెంబరు1,ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన మదేల నరసింహ్మకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో మంజూరైన 18వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్ ,పోలేవుని పాండు,సినియర్ నాయకులు పరికిసాన్ రెడ్డి,దార అంజయ్య,పిఎస్ఎస్ బ్యాంకు డైరెక్టర్ మదేల శశికళ,తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండలంలో 86శాతం పోలింగ్

**తలకొండపల్లి డిసెంబరు1,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో మొత్తం 86శాతం మేరకు పోలింగ్ జరిగినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీధర్, ఎంపిడివో శ్రీకాంత్ తెలిపారు. తలకొండపల్లి మండలంలో మొత్తం 39 పోలింగ్ స్టేషన్లో 36వేల 768 ఓట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని గ్రామాల వారీగా అత్యధికంగా దేవునిపడకల్ పోలింగ్ బూత్‌లో 1086 ఓట్ల గాను 1004ఓట్లతో 92.4శాతం రెండో స్థానంలో మొదక్‌పల్లి పోలింగ్ బూత్‌లో 907ఓట్లకు గాను 826 ఓట్లతో 91.8 శాతం ఓట్లతో రెండో స్థానంలో పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. మండలంలో మొత్తం 39 బూతులలో 36వేల 768 ఓట్ల గాను 31వేల 628 ఓట్ల చొప్పున 86.0శాతం పోలైనట్లు వారు తెలిపారు.

## నేడు పూడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

**పూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** ఈనెల 2వతేదీన (నేడు)పూడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సూపరింటెండెంట్ వరలక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ఎంపిపి మల్లేశం అద్యక్షతన మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు,సర్పంచులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## హెచ్ఐవీ పట్ల జాగ్రత్తలు వహించాలి

**- షాద్‌నగర్‌లో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ**



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**షాద్‌నగర్ డిసెంబర్ 1, ప్రభాతవార్త :** డిసెంబర్ 1 ఎయిడ్స్ డేను పురస్కరించుకొని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో షాద్‌నగర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ ఆదేశానుసారం పట్టణ ముఖ్యకూడలీలో శుక్రవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ... ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన కల్పించారు. హెచ్ఐవీ వ్యాపించే విధానాలు, వాటిని అరికట్టే పద్దతులను వివరించి ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ డాక్టర్ శ్రీనివాసులు, ఆప్తల్మిక్ ఆఫీసర్ శ్రీహరి, హెల్త్ సూపర్‌వైజర్ పుష్ప, ఐసీటీ సెంటర్ శ్యాంసుందర్, ఆశోక్, వైద్య సిబ్బంది మాధవి,ఝాన్సీ, శ్రీలత, శ్రీశైలం, ఆన్వర్, శ్రీధర్‌రెడ్డి, రవి, వేమారెడ్డి పాల్గొన్నారు.

## చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ గెలుపు ఖాయం

**శంకర్‌పల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భానూరి కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ పాలన అంతం చేసేందుకు నియోజకవర్గం ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అన్నారు. నియోజకవర్గం ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తున్నారని పేర్కొన్నారు. కాగా రాష్ట్రంలో కూడా అధిక మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

**షాబాద్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసినందుకు అందరికి అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డిలతో కలిసి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మీకన్న బిడ్డలా చేరదీసినందుకు ప్రతి ఒక్కరికి చేతులెత్తి మొక్కుతున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి అమానించి రేయింబవళ్లు కష్టపడి పనిచేసినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. ఎన్నికల్లో తనతో పాటే సైనికుల్లా సేవలందించిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలివీస్తుందని, సర్వేలు కూడా కాంగ్రెస్ పార్టీకి శుభసూచికం చూపిస్తున్నాయన్నారు. పార్టీ నాయకులతో పాటు అన్ని విభాగాల కార్యకర్తలకు, ఎన్నికల్లో బాగా పనిచేసిన వారందరికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్తకు ఏ అవసరం వచ్చిన అండగా ఉంటానని భరోసా నిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మల్లేష్, నాయకులు రాఘవరెడ్డి, తమ్మలి రవీందర్, అక్తర్‌పాష, గడ్డం చంద్రయ్య,పీసరి వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్, పెంటారెడ్డి, పామెన నర్సింలు, చెన్నయ్య, రమేష్, రాజు, గౌతం, మాజీ సర్పంచులు యాదగిరి, బుచ్చయ్య ,సత్యనారాయణ, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పామెన భీంభరత్

# కబ్జాలకు గురవుతున్న నదీ నాలాలు

**-కుచించుకుపోతున్న వాగు,వంకలు ప్రశ్నార్థకంగా మారుతున్న భవిష్యత్తు**

**కందుకూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** రియల్‌ట్టర్‌లు వ్యాపార దృక్పథంతో చేపడుతున్న నిర్మాణాలు భవిష్యత్తును ప్రమాదాలోకి నెట్టబడుతున్నాయి. రాష్ట్ర రాజదానికి కూతవేటు దూరంలో ఉన్న కందుకూరు మండలం దినదినాభి వృద్ధి సాదిస్తుండగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు దృష్టి సారించారు. ఈ ప్రాంతంలో భూమలు దరలు ఎక్కువగా ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తక్కువ దరలకు వచ్చే భూములపై దృష్టి సారిస్తున్నారు. వారు సేకరించే భూములు గృహనిర్మానాలు చేయడానికి అనువుగా ఉన్నాయా వెంచర్‌లు చేయవచ్చా అనే అలోచన చేయడం లేదు. వ్యాపారమే పరమావదిగా భావించే వ్యాపారులు నదీ నాలాలైనా వంపు ప్రాంతమైనా వంద్రు నేలలైనా మనకెందుకు వెంచర్ చేశామా రంగు రంగు బ్రోచర్‌లతో వినియోగదారులను అకర్షింప జేశామా అంటే పైపైన వెంచర్ నిర్మాణం పనులను చేస్తు వినియోగదారులను అకర్షిస్తు రంగుల మాయతొ వినియోగదారులను బోల్తా కొట్టిస్తున్నారు. మండల పరిదలో కొత్తూరు, గూడూరు, కందుకూరు రెవెన్యూ గ్రామాల పరిదిలోకి వచ్చే ప్రాంతాలలో నదీనాలాల పక్కన, వంపు ప్రాంతాలలో వెలసిన, వెలస్తున్న వెంచర్‌లు నీటి ప్రవాహలకు ఎలా నిలుస్తాయనేది ప్రశ్నార్థకంగా మారింది. సుదూర ప్రాంతాలలో ఉండే వినియోగదారులు ఈ వాస్తవికతను గుర్తించక మొసపోతున్నారు. గూడూరు గ్రామానికి వెల్లే దారిలో వెలసిన ఒక వెంచర్ వంపు ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగింది. వర్షాలు పడితే వరద ప్రవహించే



వరద ప్రవాహం ఎక్కువగా ఉండే వంపు ప్రాంతంలో వెలసిన వెంచర్

మార్గానికి అడ్డుగా వెంచర్ నిర్మానం చేసి వెంచర్‌చుట్టు ప్రహరీ గోడను నిర్మించడం జరిగింది. ఇటీవలి కాలంలో అ మార్గం గుండా ప్రవహించిన వరదనీరు హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిని గంటల తరబడి స్తంబింప చేసింది. అలాగే దానికి సమీపంలో కొత్తూరు వాగుపక్కన భూమిని కొనుగోలు చేసిన వారు అభివృద్ధి పనులలో బాగంగా ప్రహరీ గోడ నిర్మానం చేపట్టి వారి పొలం పక్కనుండి వెలుతున్న కొత్తూరు వాగుఅంచులను పూడుస్తు వాగు వెడల్పును తగ్గిస్తు ప్రహరీ గోడనిర్మానాన్ని చేపట్టడం జరుగుతుంది. ఈ వాగు సుదూర ప్రాంతం నుండి ప్రవహిస్తు వస్తుంది. వర్షాలు కురిస్తే అయా చెర్వులు కుంటలనుండి పెద్దమొత్తంలో నీరు ప్రవహిస్తు ఈవాగుగుండా వెల్లి ఇబ్రాహింపట్నం చెర్వులోకి నీరు చేరుతుంది. ఇలా నదీ పారివాహక ప్రాంతాలను వంపుప్రాంతాలను అక్రమనలకు గురిచేస్తు భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. వాగులు వంకలు కుచించుకుపోతే వరదనీరు ఎక్కువైతే అమార్గంగుండా వెల్లే వరదనీరు పంటపొలాలను ముంచెత్తే పరిస్తితులు నెలకొన్నాయి, ప్రమాదాలు విపత్తులు జరుగనప్పుడు అంతా బాగుంటుంది. ఏదైనా జరుగరానిది జరిగితే భాద్యత ఎవ్వరు తీసుకుంటారనేది ప్రశ్నగా మితులుతుంది. రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లో అనాడు ఇలాంటి అక్రమ పద్దతులకు తెరలేపడంవలన రియల్టర్‌లు వంపు ప్రాంతాలను, నదీనాలాలను అక్రమించి ప్లాట్లుచేసి అభంశుభం తెలియని అమాయకులకు కట్టబెట్టి చేతులు దులుపుకున్నారు. అనాడు కోటిఅశలతో ప్లాట్లు కొన్న వారు ఇండ్లు నిర్మించుకుని సాఫీగా ఉందనుకునే సమయంలో విపత్తులు సంబవించగానే నేడు పడరాని పాట్లు పడుతున్నారు. పలు సందర్బాలలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కాలంవెల్లదీసే పరిస్తితులు చూస్తున్నాము. ?ఇలాంటి పరిస్థితుల నుండి ప్రజలను కాపాడవలసి అధికార యంత్రాంగం వాస్తవ పరిస్తితులను గుర్తించకుండా రియల్టర్ల ప్రయోజనాలకు పెద్దపీటవేస్తున్నారు. నిబంధనలు తుంగలో తొక్కుతు అంతా బాగుందన్న చందంగా వెంచర్లు చేయడానికి ప్లాట్లు వేయడానికి అనులమతులు ఇవ్వడం జరుగుతుంది. దానితో అమాయ ప్రజలు అనుమతులు అన్ని ఉన్నాయన్న అలోచనతో ప్లాట్లు కొని మోసపోతున్నారు. ఈ విషయంలో పాలకులు అలోచించాలని అక్రమాలకు పాల్పడుతున్న వారిపైన ఖటినచర్యలు తీసుకోవాలని అమాయకులు మొసపోకుండా చర్యలు చేపట్టాలని భవిష్యత్తులో ఎలాంటి ఉపద్రవాలు సంభవిచకుండా చర్యలుతీసుకోవాలని రియల్టర్లకు వత్తాసు పలుకుతు వాస్తవాలను చూడకుండా అనుమతులు ఇచ్చేవారిపైన చర్యలు తీసుకోవాలని అమాయక ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



కొత్తూరు వాగు వెడల్పు తగ్గేలా మంట్టి నింపుతు ప్రహరీ నిర్మిస్తున్న దృశ్యం

# రొంపల్లిలో యువతదే పై'చేయి'

**-ర్యాలీగా వాళ్లి ఓటింగ్‌లో పాల్గొన్న వందమంది యువకులు**

**-మరికొన్ని గ్రామాల్లో పోటాపోటిగా**

**బంట్వారం,డిసెంబర్ 1 (ప్రభాతవార్త) :** మండలంలో గురువారం జరిగిన పోలింగ్‌లో ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్నా ఎక్సిట్ పోల్స్ నిజమనిపిస్తుంది. మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో సుమారు వంద మంది యువకులు నినాదలిస్తు ర్యాలీగా వెళ్ళి ఓటింగ్‌లో పాల్గోనడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. దీన్ని బట్టిచూస్తే అధికార పార్టీని కంగారు పెట్టెలా, కాంగ్రెస్ పార్టీకి జోష్ నింపేలా ఉందని చర్చలు కొనసాగుతున్నాయి. రొంపల్లిలో కాంగ్రెస్ పై చేయి సాదిస్తుందని యువత తమ లభిప్రాయాన్ని వ్యక్తం వెలిబుచ్చుతున్నారు. ఇదే పరిస్థితి అన్ని మండలాల్లో ఇలాగే ఉంటె వికారాబాద్‌లో కాంగ్రెస్ విజయధంఖ మోగిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ధీమాగా సంభురాలకు సిద్దమవుతున్నారు. బంట్వారం మండల వ్యాప్తంగా పోలింగ్ సరళిని, పలువురు పార్టీల నాయకులు, ఓటర్ల లభిప్రాయలను శుక్రవారం క్రోడికరించి పరిశీలించగా, అధికార బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్‌ల మద్య మాత్రమే పోటి ఉంది. అయితె మద్యం, డబ్బులు అనుకున్నంతగా పనిచేయలేదని తెలుస్తుంది. అనేక గ్రామాల్లో పోటాపోటిగా పోరు ఉండగా, రోంపల్లి గ్రామంలో రాలీగా వెళ్ళిన యువకులు కాంగ్రెస్ నినాదాలు చేస్తు పోనింగ్ బూత్‌లోకి చేరుకున్నారు. ఓటువేసిన అనంతరం బయటికి వచ్చి చేతి గుర్తును, విక్టరీ సింబల్ చూపడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సహాన్ని నింపింది. ఇదే స్థాయిలో మాలసోమారంలో సైతం ఓటు వేశాక వచ్చినవారంత కాంగ్రెస్‌కు జిందాబాద్‌లు



ఓటు వేశాక బయటికి వచ్చి గుర్తును చూపుతున్నా యువత

కొట్టడం, చేయి ఎత్తి గుర్తును చూపడం, మరికొంత మంది ఓటర్లు 'ఇక్కడ కారు నడవదు, చేయి పని చేస్తది' అంటు బహటంగానే చెప్పడంతోనే పలితం తెలిపోయిందని ఊరంత చెపుతున్నారు. ఇలా మరికొన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఇది ఇలా ఉంటే బంట్వారం, బొపునారం, గ్రామాల్లో మాత్రం అధికార పార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తమదంటె, తమదే మేజారిటీ అంటు ధీమా వ్యక్తం చేస్తూన్నారు. రొంపల్లి, మాలసోమారం, తొరుమామిడి గ్రామాల్లో ఏ పార్టీకి మెజార్టీ వస్తే ఆ పార్టీకి మండలంలో మెజార్టీ ఉంటుందని, విజయావకాశాలు మెండుగా ఉంటాయని మండల ప్రజలు చర్చింంచుంకుంటున్నారు. ఏది ఏమైన 3వ తారీఖు పలితాలు ఎవరిని ఎలా చేస్తుందో వేచిచూడాల్సిందే..

# ఎమ్మెల్యే పీఏ ఓవర్ యాక్షన్. !

**- పోలింగ్ కేంద్రాల వద్ద హాల్ చల్..**

**- చితక బాదిన స్థానిక ప్రతిపక్ష నాయకులు**

**తాండూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** ఎక్కడైనా ఓ ప్రజాప్రతినిధి వ్యక్తి గత సిబ్బంది ఆ ప్రజా ప్రతినిధి చెప్పిన పనులను పూర్తి చేస్తూ.. ప్రజాప్రతినిధి వద్దకు వచ్చే వారికి అనుకూలంగా, సహాయకుడిగా పనిచేస్తుంటాడు.. కానీ వికారాబాద్ జిల్లా తాండూరులో స్థానిక ప్రజాప్రతినిధికి వ్యక్తిగత సిబ్బందిలో ఒకరిగా పనిచేస్తున్న ఆయన ఆ ప్రజా ప్రతినిధి కంటే తానే ఎక్కువ అన్నట్లుగా ఓవర్‌యాక్షన్‌గా పనిచేస్తుంటారని ఆరోపణలు ఉన్నాయి. ప్రజలు, నాయకుల్లో ఆయన ఆ ప్రజా ప్రతినిధికి పీఏ కంటే ఎక్కువ అన్నట్లు వ్యవహరిస్తుంటాడు. తాండూరులో స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వద్ద పీఏగా శ్రావణ్ అనే వ్యక్తి పనిచేస్తుంటాడు. అయితే, ఆయన ఎమ్మెల్యే కంటే తన మాటే ఎక్కువ అన్నట్లుగా ఆ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో దురుసుగానే ప్రవర్థిస్తారని ఆరోపణలు ఉన్నాయి. గురువారం స్థానిక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎమ్మెల్యే కంటే ఎక్కువ ఆయన పీఏ శ్రావణ్ ఎక్కువ ఓవర్ యాక్షన్ చేసినట్లు తెలిసింది. దీంతో పట్టణంలోని సాయిపూర్‌లో పోలింగ్ కేంద్రం వద్ద శ్రావణ్ చేసిన ఓవర్ యాక్షన్‌ను బరించలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆయనను చితకబాది దుమ్ము దులిపినట్లు తెలిసింది. శ్రావణ్‌ను చితకబాదిన వీడియోలు.. ఆయన చేసిన హాల్



పోలింగ్ కేంద్రం వద్ద హాల్ చల్ చేస్తున్న ఎమ్మెల్యే పీఏ.

చల్ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ఆయన చేసిన ఓవర్ యాక్షన్‌కు ప్రజలే బుద్ది చెప్పారని.. ఇటాంటి ఓవర్ యాక్షన్ తాండూరులో పనికిరాదని పలువురు చర్చించుకుంటున్నారు.

## కడ్మూరు శివాలయంలో వైభవంగా సామూహిక యజ్ఞాలు



కడ్మూరు శివాలయంలో సామూహిక యజ్ఞాలు జరుగుతున్న దృశ్యం

**పూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ శివాలయంలో శుక్రవారం సామూహిక యజ్ఞాలతోపాటు పలు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా రెండవరోజు వేధపండితులు శివానందం, శివ, సంపత్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, రాజుల అద్వర్యంలో యజ్ఞాలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో కడ్మూరు, మిట్టకంకల్ గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసుల వారి సంకీర్తనలు ఆలాపించారు. రాత్రి సమయంలో ఆలయంలో మహిళా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలంకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానోపాద్యాయడు చిన్నికృష్ణ అద్వర్యంలో కడ్మూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులచే కోలాటం నృత్యాలు నిర్వహించారు. దీంతో గ్రామం అంతా శివనామ స్మరణతో మార్మోగింది. వేపచెట్టు యువజన సంఘం అద్వరయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శనివారం ఉదయం 6 గంటలకు కుంభాభిషేకం, 10-30 గంటలకు శివపార్వతుల కళ్యాణం, సాయంత్రం 6గంటలకు స్వామివారి రథోత్సవం ఊరేగింపు, రాత్రి వివిధ గ్రామాలచే భజన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.



పూడూరు మండలం కడ్మూరు శివాలయంలో కోలాటం వేస్తున్న విద్యార్థులు

## కొడంగల్‌లో 81.96 శాతం పోలింగ్

**కొడంగల్,డిసెంబర్ 1ప్రభాతవార్త :** కొడంగల్ అసెంబ్లీ-72 స్థానానికి గురువారం జరిగిన ఎన్నికల్లో 81.96 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. రాత్రి వరకు కొనసాగిన పోలింగ్‌లో 81.96శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి లింగ్యానాయక్ తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో 275 పోలింగ్ కేంద్రాలకు గాను మొత్తం 2,36,625 మంది ఓటర్లు ఉండగా అందులో 1,17,303 పురుషులు, 1,19,310 మంది మహిళా ఓటర్లతో పాటు ఇతరులు 12 మంది ఉన్నారు. అందులో 96,403 మంది పురుషులు, 97537 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం రాత్రి సమయంలో పోలింగ్ ఏజెంట్లత సమక్షంలో సీల్ చేసిన ఈవీఎంలను భారీ పోలీసు భద్రతల మద్య స్ట్రాంగ్‌రూంకు తరలించారు.

## ఓటరు దేవుళ్లకు కృతజ్ఞతలు

**-షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్**

**నందిగామ డిసెంబర్1,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో తనను అదరించి, ఆశీర్వదించి,ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి చేతి గుర్తుకు ఓటు వేసిన షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలందరికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఓటుతో నన్ను గెలుపిస్తున్నారనే గెలుపు సంకేతా లు వినిపిస్తున్నాయని,మీ ఆదరాభిమానాలను ప్రేమ,అప్యాయత,అనురాగాలను నేన్నెడు మార్చిపోనని వీర్లపల్లి నియోజకవర్గ ప్రజలందరికి శిరస్సు వంచి పాదాభి వందనం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అన్నదాన ప్రభువుకు సన్మానం



అన్నదాన ప్రభువు శ్రీను నాయక్‌ను సన్మానించిన ఆలయ కమిటీ నిర్వహకులు

**నందిగామ డిసెంబర్1,ప్రభాతవార్త :** నందిగామ మండలం శివారులో ఉన్న పరమ పవిత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో చాకలిధనిగుట్ట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జెట్టావత్ శ్రీను నాయక్ శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభువు ప్రీను నాయక్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు హారీజీవన్, బి.సుదర్శన్ గౌడ్, బి.జంగయ్య గౌడ్, జెట్టావత్ లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

## మాడ్గులలో 82.31 శాతం పోలింగ్ నమోదు

**మాడ్గుల,డిసెంబర్01,ప్రభాతవార్త:-** కల్వకుర్తి నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మాడ్గుల మండలంలోని 50పోలింగ్ బూత్‌లలో 82.31శాతం ఓటింగ్ జరిగినట్లు తహాశీల్దార్ నిరంజన్ రావు ఒక్క ప్రకటణలో తెలిపారు. మండలంలోని 43879 మంది ఓటర్లు ఉండగా 36116 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మాడ్గుల మాడ్గుల మండలంలో 82.31 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అయన తెలిపారు. ఈనెల 3న ఇబ్రహీం పట్నంలోని సివిఆర్ కాలేజీలో కౌంటింగ్‌కు ఎన్నికల అధికారులు పూర్తి ఏర్పటు చేస్తున్న తెలిపారు. దీంతో రేపు అభ్యర్థుల భవిష్యత్తు బయటపడనుంది.

## అందరినోట...వీర్లపల్లి గెలుపు మాట

**-సంబరాల్లో మునిగితెలుతున్న కాంగ్రెస్ శ్రేణులు**

**-విందు,వినోదాలతో సంబరాలు**

**నందిగామ డిసెంబర్1,ప్రభాతవార్త :** నందిగామ మండలంలో నువ్వా..? నేనా? రీతిలో ఉత్కంఠ భరితంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపు ఖాయమైందని కాబోయే మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఆనంద సంబరాల్లో మునిగి తెలారు. ఈ నెల మూడవ తేదిన జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి సుమారు పదిహేను వేలపైగా మోజార్టీతో గెలవబోతున్నారని దీమా వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఏ గల్లి చూసిన,ఏ కాలనీలో విన్న ఏ ఊరిలో ,ఏ తండాలో, బస్‌స్టాప్‌లో రైల్వే స్టేషన్‌లో ఇదే మాట జననేత వీర్లపల్లి గెలుపుతో షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల కు మంచి రోజులు రానున్నాయని శంకర్ గెలుపు ఖాయమనే దీమాతో మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,సంబరాలు జరుపుకుంటున్నారు.

# కొడంగల్‌లో గెలుపుపై ఎవరి ధీమా వారిదే !

**కొడంగల్,డిసెంబర్ 1ప్రభాతవార్త** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోనే అందరి దృష్టిని ఆకర్శించిన కొడంగల్ నియోజకవర్గంలో గెలుపుపై ఎవరిధీమా వారిదే అనే తీరులో ఆసక్తిని రేకెత్తిసుంది. ఇక్కడ గెలుపుపై ఇటు బీఆర్ఎస్ అటు కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మక ంగా తీసుకోవడంతో ఇరు పార్టీలు సర్వశక్తులు ఓడ్డి పోటాపోటీగా ప్రచారాలతో హోరెత్తించారు. అంతేగాక ఇరు పార్టీల అధినేతలు కొడంగల్ స్దానంపై ప్రత్యేక దృష్టిని సారించడంతో పాటు రాష్ట్ర, జాతీయ అదినేతలు సైతం తమ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారాలు చేపట్టి పార్టీ శ్రేణుల్లో ఉతా్సహాన్ని నింపారు. అనంతరం ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్ది నియోజకవర్గంలో కోట్లాది నగదుతో పాటు మద్యం ఏరులై పారించారు. గురువారం ఎన్నికల ఓటింగ్ ముగియడంతో పాటు అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం మిషన్‌లలో నిర్లిప్తం కావడంతో అభ్యర్దులు ఓటింగ్ సరళిపై దృష్టి సారించారు. మండలాల వారిగా పోలైన ఓటింగ్ సరళి విధానంపై నాయకులను అడిగి తెలుసుకుంటు లెక్కలు వేసుకుంటాన్నారు. ఫలానా మండలంలో ఓట్ల సరళి తమ పార్టీకే అనుకూలంగా ఉందంటే కాదు తమకే అనుకూలంగా ఉంటుందంటూ ఆయా పార్టీల ద్వితీయ శ్రేణీ నాయకులు లెక్కలేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు. 8 మండలాలకు సంబందించిన ఓటింగ్ విధాన సరళిని నిశితంగా గమనిస్తు తమదే విజయం ఖాయమని ఓ పార్టీ నాయకులు చెబుతుంటే కాదు పక్కాగా తమదే విజయమని మరో పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఏ నోటా విన్నా అభ్యర్థుల గెలుపు ఓటములపైనే చర్చోప చర్చలు కొనసాగుతున్నాయి. వీటితో పాటు ఈ సారి ఎన్నికల్లో వలస ఓటర్లు అత్యధికంగా పాల్గొనడంతో తమకే అనుకూలమంటూ అధికార పార్టీ నాయకులు అంటుంటే కాదు తమకే అనుకూలంగా ఓటు వేశారని ప్రతిపక్ష పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. వీటితో పాటు ఈ సారి నూతనంగా ఓటుహక్కు నమోదు చేసుకున్న యువత తమ వైపే మొగ్గుచూపారంటూ ఓ పార్టీ నాయకులు పేర్కొంటుండగా కాదు యువత మద్దతు మాకే ఉన్నట్లు స్పష్టం అవుతున్నదని మరో పార్టీ నాయకులు పేర్కొంటుండడం విశేషం.

మరోపక్క గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి డబ్బుల ప్రభావం అధికంగా ఉండడంతో ఒక్కో ఓటుకు 2 వేల నుంచి 5 వేల వరకు ఇచ్చేందుకు కూడ అభ్యర్థులు వెనుకాడలేదని స్పష్టంగా తెలుస్తుంది.

కేవలం వలస ఓటర్ల కోసమే ఓ పార్టీ అభ్యర్థి సుమారు కోటి రూపాయల దాకా ఖర్చు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

ఏదిఏమైనా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఎన్నికల్లో గెలుపుకోసం కోట్లలో ఖర్చుచేసిన అభ్యర్థుల భవితవ్యం తేలాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే మరి.